RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఎడిటర్ : వై.కనకరాజు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
PUBLISHED FROM VISAKHAPATNAM
₹ : 5
CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY | REGD. NEWS PAPER
Call : 9346960601
9866113513.
సంపుటి : 11 సంచిక : 17 2017 ఏప్రిల్ 16-30 పేజీలు : 8

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము. సత్యవాక్య పోరాటంలో 11 వ, సంవత్సరం

CHRISTAVANAADU, P B NO. : 2, ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040. WhatsApp : 8333012184
● www.christavanaadu.weebly.com ● www.christavanaadu.com ● www.facebook.com/christavanaadu
● christavanaadu@gmail.com ● mail@christavanaadu.com ● info@christavanaadu.com ● christavanaadu1@yahoo.co.in


**Living Word Theological College**

*Admissions are in progress*

Contact for more information and for prospectus at office :
# 101, YMCA Complex,
S.D. Road
Sec'bad - 3. T.S.
040-27804433



Director : Dr.Dhana Raju Kota




**(గత సంచిక తరువాయి)** తండ్రియైన దేవున్ని మన ప్రభువైన యేసు ఆరాధించని, ప్రకటించని సమయాన్ని సువార్తల్లో మనం చూడగలమా? చూడలేము! ఆయనకు దేవుడిచ్చిన సమయం అతి తక్కువ సంవత్సరాలు, కానీ మనలో అనేకులకు దేవుడిచ్చిన సమయంలో ఇప్పటికే ఎన్ని సంవత్సరాలు గడిచుంటాయి? ఆలోచించాలి! వారు ఇంకెప్పుడు ప్రకటిస్తారు! ప్రకటించాలంటే ముందుగా ఆయనను ఎరగాలి. అలా ఎరగాలంటే బైబిలు చదివి గ్రహించాలి. తామెరుగని వానిని ఎవరూ ప్రకటించలేరు. అలాగే తామెరుగని వారిని అవసరాలు తీర్చమంటూ అడుగుతున్న ప్రతివారు ముష్టివారు కాదంటారా? ఎందుకంటే మన ఇంటిముందు నిలబడి 'అడుక్కొనే' వారికి మనమెవరమో తెలియాల్సిన అవసరం లేదు. అదే 'అడిగి తీసుకోవాలంటే' మనమెవరమో తెలియలి. 'అడుక్కోవడానికి' 'అడిగితీసు కోవడానికి' గల వ్యత్యాసాన్ని గుర్తించండి. ఇందులో మీరేకోవకు చెందుతారో పరీక్షించుకోవాలి. మనమెరిగిన వారియొద్దే మనమేదైనా అడిగి తీసుకోగలం. 2లో



అడిగేవాడు, ఆశించేవాడు
ఎవడైనా 'తృప్తి' లేనివాడే.
లేని దాన్ని పొందగలం.
పొందినదాన్ని కాపాడుకోలేము.
-స్వామి సుందర చైతన్య



బోధకులెవరైనా సరే,
తాము చెప్పింది
చేసే వారుగా ఉండాలి.
-గుళ్లపల్లి మోజెస్ చౌదరి
హైద్రాబాద్.



తెలివైన వాడిని బలంతో కొట్టాలి.
బలమైన వాడిని తెలివితో కొట్టాలి.
- ప్రభాస్
మిస్టర్ ఫర్‌ఫెక్ట్ చిత్రంలో



ఓఫీర్ దుర్బోధలను, సాక్ష్యాన్ని, పరిశుద్ధాత్మ చెబితే(?!) నేను రాసానని ఆయన చెప్పుకుంటున్న పుస్తకాల్లో దోషాల్నీ వీలునుబట్టి బట్టబయలు చేస్తుంటాం. అలాగే, యేసును గురించి బయలుపరుస్తున్నాయని చెబుతున్న శ్లోకాలు దేవుని వాక్యానికి ఎంత వ్యతిరేకమో, వాటిని ఆయనెంత తప్పుగా అర్థం చేసుకున్నారో / భ్రమపడ్డారో వివరించనున్నాం. చదవండి.. మరనేకులతో పంచుకోండి. దేవుని జ్ఞానమని అబద్ధముగా చెప్పబడిన వాటిని పరిశుద్ధ గ్రంథంలోగల లేఖనములతో పరీక్షించి ఆపై నమ్మాలని ఈ సందర్భంలోనూ కోరుతున్నాం - బ్రదర్ వైకెయార్





## పెండ్లివిందు

2లో

శ్రీమతి డి.వివేకవతి.జో.
విజయనగరం

## గొప్పవారు

(ఎడిటోరియల్)

3లో

బ్రదర్ వై.కనకరాజు
విశాఖపట్నం





## ... క్రీస్తు జన్మస్థలం

4లో

కె.చిట్టిబాబు
విశాఖపట్నం



## ..హన్నా జీవితం

4లో

డా.లూక్
విశాఖపట్నం



## దేహ విమోచనము

5లో

బిషప్.ఎం.ఎ.పాల్
విశాఖపట్నం

## దేవుని పేరట దగా!

6లో

బ్రదర్ పి.జోషి
హైద్రాబాద్



## క్రీస్తు నామము

6లో

బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల
విజయనగరం





## సేవే ప్రథమం

6లో

బ్రదర్ వై.ఎల్.రవిరాజు
విశాఖపట్నం



## అసహనము


7లో

డా.జాయ్ చెరియన్
హైద్రాబాద్

## ....బోధలకు కరవాచ్చింది!

8లో

రెవ.ఎం.పి. సాలొమోన్ రాజు
విశాఖపట్నం



మోసగాడైన యాకోబు ఇశ్రాయేలుగా మార్చబడ్డాడు. దేవునితో ఉన్నాడు. మన నాయకుల పేరట ఊళ్ళు, వీధులు, జిల్లాలు ఉండొచ్చు గాని ఇశ్రాయేలు అను దేశమే ఆయన పేరిట ఉంది. దేవునితో ఉంటే కలిగే ఆశీర్వాదాలు అంత గొప్పగా ఉంటాయి – బ్రదర్ రత్నకుమార్, గుంటూరు.



ప్రొఫెసర్ పి.శామ్ కుమార్ 9 666 444 222
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో
నిరీక్షణ టి.వి.లో ప్రతిరోజు మధ్యాహ్నం 1:30 ని॥ లకు
వాక్యాన్వేషణ
కార్యక్రమాన్ని చూడండి!

## ఎవరైనా మీ బైబిలు లో తప్పులున్నాయంటే... తగు జవాబులతో వివరించి ఒప్పించాలి.. అంతేగాని మీ గ్రంథాల్లోనూ తప్పులున్నాయనుట


# భ్రష్టత్వానికి పరాకాష్ట!

**మ**న కుటుంబీకుల ప్రవర్తనల్లో ఎవరైనా పొరబాట్లున్నట్లు భావించి మనకు తెలిపితే అవి సద్విమర్శలుగా స్వీకరించాలి. అందుకు తగ్గ వివరణతో ఆ యా ప్రవర్తనల్లో చెడు లేకుంటే లేదని చెప్పాలి. వారు అపోహపడ్డారని నిరూపించగలగాలి. అది సంస్కారుల లక్షణం. అంతేగాని వారిని పట్టుకొని మీలోను, మీ కుటుంబీకుల్లోను అంతకు మించిన పొరబాట్లున్నాయి అని ఎదురు చెప్పుట కుసంస్కారం. వారికి అది కోపోద్రేకాన్ని కల్గిస్తుందేగాని మనయెడల సద్భావం కల్గించదన్నది ఎరుగుటయే విజ్ఞుల లక్షణం. మనల్ని ప్రశ్నించిన ఎదుటివారిని చిరునవ్వుతో పలుకరించి మన కుటుంబ సాక్ష్యాన్ని నిరూపించుకొనుటే శ్రేయస్కరం. నిరూపించుటకు మన సాక్ష్యం లోకంలో బాగుండాలి. ఎప్పుడూ అలా ఆలోచించండి! బైబిల్లో తప్పులున్నాయంటే వారు ప్రశ్నించే వాటిని విని తగు వివరణ ఇవ్వాలి. బైబిల్లో వ్రాయబడి ప్రపంచానికి తెలియబడుతున్న తండ్రియైన దేవునిలోను, మన ప్రభువైన యేసుక్రీస్తులోను ఎటువంటి తప్పులు లేవుగా! వారి మహోన్నతత్వం వివరించుటకు సంకోచమెందుకు? బైబిలు చదువని వారికి, చదివింది గ్రహించని వారికి అన్నీ సంకోచాలే. కాబట్టి వారు చెప్పలేరు. 'క్రైస్తవనాడు' పాఠకులు అలా కారాదన్నదే మా ఆకాంక్ష. అందుకోసమే బైబిల్లో గల అనేక సంగతులను వివరించుటకై 'క్రైస్తవనాడు' మొదట్నుంచీ బహు సంతోషంతో సంకల్పించింది. ఆ సంకల్పాన్ని సంపూర్ణంగా నెరవేర్చుకోవాలంటే యేసు దగ్గరకే వెళ్లాలని మత్తయి 11:28లో చూడగలం. అందుకే ప్రతి ప్రశ్నకు యేసు (వాక్యం) నొద్దకు 'క్రైస్తవనాడు' వెళ్తుంది. **'నా దగ్గరకు వచ్చి నేర్చుకొనుడి'** అని యేసుక్రీస్తువారే అభయమిచ్చారు. బైబిలు చదువుతూ ధ్యానిస్తుండగా గ్రహింపును ఇచ్చేది ఆయనే. అది మా యెడలనూ నెరవేరుస్తున్న 'దేవునికి స్తోత్రము'

**– బ్రదర్ వైకెయార్.**

అలాగే వారూ మన యొద్ద తమకు కావల్సిన వాటిని అడిగి తీసుకోగలరు. ఇలా ఒకరి సమృద్ధి మరియొకరికి ఉపయోగపడుతుంది. అలా ఉపయోగపడుట లేఖన నెరవేర్పని కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రికలో చూడగలం.

దేవుని అడిగే అర్హత కలిగి అడిగేవారికి ఏకొదువా ఉండదు. లోకంలో ధనమున్నా, లేకున్నా సమాధానముతో జీవిస్తారు. అందుకు కారకుడు సమాధానానికి అధిపతియైన యేసుక్రీస్తేనని గ్రహించాలి. దేవుడెవరో, ఆయన సంకల్పమేంటో, అదెలా నెరవేర్చుకున్నారో, అందుకు ఆయనేం చేసారో.. తద్వారా సమస్త జనులకు కలిగిన మేలు ఏంటో ఎరుగని వారు దేవుని గూర్చి ఎలా ప్రకటించగలరు. ప్రకటించుటకు అవసరమయ్యే వాటిని గూర్చి దేవుని ఎలా అడుగగలరు? ఆలోచించాలి! క్రైస్తవులమైన మనకో మహద్భాగ్యముంది.. అదే బైబిలు! బైబిల్లోగల దేవుని చిత్తాన్ని గ్రహిస్తుంటే ఆయనను ఆరాధించక ఉండలేం. కాబట్టి నిత్యము ఆరాధించగలం. తద్వారా మన పిల్లలకూ అదే అలవాటవుతుంది. అందువల్ల కుటుంబం ఆశీర్వదించబడుతుంది. అనేకులకు ఆశీర్వాదకరంగా మారుతుంది. దేవుడట్టి విధంగానే ప్రతి కుటుంబమూ ఉండాలని




ఆశిస్తున్నారని బైబిలు చెబుతుంది. కుటుంబములు దేవుని చిత్తానుసారంగా కలుగజేయబడినవి. ఆ కుటుంబములో మనమో భాగమవుట ఆయన సంకల్పం. అందునుబట్టి మనము 'దేవునికి స్తోత్రము' చెల్లింపబద్ధులం. మనం కుటుంబంతో సహా దేవుని నిత్యము ఆరాధిస్తే ఆయనచే నిర్మించబడిన మన శరీరము ఆయన చిత్తప్రకారము పాడవకుండా చూచుకొనుట ఆయనకు తగును. ఈ విషయాన్ని బైబిలును కలిగిన వారే ఎరుగకుంటే ఇక ఇతరులకెవరు చెప్తారు?! మనం కట్టిన నిర్మాణాలనే పాడవకుండా ఎప్పటికప్పుడు మనం పర్యవేక్షిస్తుండగా.. మరి ఘనమైన, ఆయన నిర్మాణాలమైన మనల్ని ఆయన పరిరక్షించడా? అది దేవునికి అల్ప విషయము. అది ఆయన ప్రణాళికలో ఓ భాగమే సుమా! కాబట్టి సర్వలోకులకు తండ్రియైన దేవుడు, మన ప్రభువైన యేసుక్రీస్తు నిత్యారాధకులే సుమా! అట్టి దేవున్ని బైబిల్లో వ్రాయబడిన వాటిని చదివి గ్రహించాలి. దాన్ని బట్టి మాత్రమే మనము నిత్యమూ ఆరాధించాలి. అలా కాకుండా మీకు నచ్చినట్లుగాని, మిమ్మల్ని నడిపే నాయకుల ఇష్టప్రకారం గాని ఆరాధించుట తగదు. అట్టివారు దేవునికిష్టులుకారు. ఎప్పటికీ కాలేరు. ఎందుకంటే అట్టివారి ఆరాధన వ్యర్థమంటోంది బైబిలు.

**– 'మీరు' నియమించిన 'మీ' పారంపర్యాచారముల వలన దేవుని వాక్యమును 'నిరర్థకము' చేయుదురు.**

కాబట్టి దైవచిత్తానుసారంగా ఆయనను, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుని నిత్యము ఆరాధించు కోవలో అందరూ ఉండాలని ఆశిస్తున్నా. నిత్యారాధకులైన మన తండ్రియైన దేవునికి, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుకి స్తోత్రము చెల్లిస్తున్నా.

వాక్యమైన యేసుని నిత్యం ఎరగండి, ఆరాధించండి.. అప్పుడే తండ్రియైన దేవున్ని సుళువుగా ఎరుగగలరు, ఆరాధించగలరు. యేసుని ఎరిగితే.. దేవున్నెరిగినట్లే నని బైబిలు భరోసానిస్తుంది.

**'క్రైస్తవనాడు' పేపర్లలో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుక్రీస్తుని అనేక పేర్లతో ఈ విధానా మహిమపరుస్తున్నాం. ఆ సమయంలో ఇతరుల గ్రంథాల, మత విశ్వాసాల జోలికి వెళ్ళడం లేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినుంచి చూపుతున్న మాదిరి. ఇది 'క్రైస్తవనాడు' ఒరవడి. చదివినవారనేకులు ప్రభువును గురించిన సువార్త చేయడమెలానో సుళువుగా తెలుసుకుంటున్నామన్న దాన్ని బట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం - ఎడిటర్.**

## ఇకపై యూట్యూబ్ లో...!

బ్రదర్ వైకెయార్ సంచలనాత్మక రచనలు 'క్రైస్తవనాడు'లో పాఠకులకు సుపరిచితమే. మాబోటి అనేకుల కోరికపై బ్రదర్ వైకెయార్ సంచలనాత్మకమైన వివరణలను ఇకపై యూట్యూబ్‌లో చూడగలరు. ఆ యా




వివరణలు సంభ్రమాశ్చర్యాలకులోనుగావించక మానవు. చూడండి.. దుర్బోధలను ఖండించండి.. సత్యాన్ని మాత్రమే నమ్మండి.. ఆచరించండి అని కోరుతున్నాం. **– వాక్యాసక్తిపరులు, తెలుగు రాష్ట్రాలు**

## యేసు కు సాదృశ్యం ఇదా?!

**సిలువ రూపాన చెక్క, ముళ్ల కిరీటంలా చక్రం, దానికో చున్నీలా కన్పడే వస్త్రం అందంగా కన్పడొచ్చు. కన్పడినంత మాత్రాన అవి క్రీస్తుకు సాదృశ్యం కాదు. సారూప్యాలు అసలేకావు. యేసుని స్ఫురణకు తెచ్చే మానవరూపం ఆ సిలువనే చెక్కపై లేకుంటే దానికి విలువేంటన్నది బైబిల్లో పట్టున్నవారి మాట. అలా చూపుతూ బోధించు వారికి అది తెలిసేదెన్నడో?**





## పరిశుద్ధాత్మ అంటే పావురమా?!

**పరిశుద్ధాత్మన్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? బైబిల్లో "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమోరాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తాం. ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం. ఇది చదివి మార్పు చూపుతున్నవారినిబట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం - బ్రదర్ వైకెయార్ .**

## పెండ్లివిందు


శ్రీమతి డి.వివేకవతి.జో.
అధ్యక్షులు : తెలుగు బాప్టిస్ట్ చర్చ్
నెల్లిమర్ల, విజయనగరం.

అంగరంగ వైభోగం ఆ పెండ్లిఇంట
అత్యుత్సాహం అతిథులందరిలో
అతి సుందరం అతిమనోహరం ఆ పెండ్లి జంట
చూచేవారికి కన్నులపంట
అన్నింట ఘనమైనది కళ్యాణం, కమనీయం
పిల్లగాండ్ర కేరింతలో ప్రక్క
గానాబజానాల సందడో ప్రక్క
షడ్రసోపేతములైన రుచుల ఘుమఘుమలు
అతిగ ఆదరించేవారి భుక్తాయాసం
క్రీస్తు ప్రభువులవారికి సైతం అదిందా ఆహ్వానం
శిశ్యబృందముతో తరలివచ్చిరి ఆ కానాఊపిరికి
ఉల్లాస భరితం అందరి మనసులు
ఆ శుభ ఘడియలో విందు మధ్యలో ఓ కలకలంరేగింది
ద్రాక్షరసం అడుగంటి పోయింది
యజమాని వందనం చిన్నబోయె
అతిథిమర్యాదలకు అవరోధం
అంత జనని మరియమ్మ మదిలోమెలిందో చిరు ఆశ
కువమారుడేసుకు విషయం చెబితేచాలనుకుంది
దైవకుమారుడున్నచోట లోటేమిటి? అనుకున్నదేమో!
తడవు చేయక చెప్పనే చెప్పింది తనయునికి
నమ్మకమే ఆమె మనో ధైర్యం
తన సమయం ఇంకా ఆసన్నంకాలేదు అన్న తనయుని మాట
మనసుకు ఊరటకల్గింది
సమయం రానే వచ్చింది
ఖాలియైన రాతి పీపాలన్ని నీటితో నింపమనియె
ఉత్కంట నెలకొంది ఆ సమయాన
ఓ మహత్తు జరిగిందా సమయాన
నీటితో నింపిన పీపాలన్ని రుచ్యమైన ద్రాక్షారసంతో నిండసాగె
పాఠకా! నీవుసైతం, నేను సైతం
ప్రభుని వాక్కులోని మాదుర్యం చవిచూడాలంటే
క్రీస్తుతోడి అన్యోన్యతలో పరిపూర్ణంగాసాగాలి
అప్పుడే కోకొల్లలుగా ఆధ్యాత్మిక దీవెనలు పొంగి పొరలుతాయి
పావనుడేసుని చెంతకు చేరి విన్నపాలు విన్నవించుకుందామా!

## బైబిల్ కాలేజీలు.. చిత్రవిచిత్రాలు!


- **బైబిలు కాలేజీల్లో ఇస్తున్న డిగ్రీలు, డాక్టరేట్లు ఎంతవరకు ఉపయోగం?!**
- **తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖులుగా గుర్తింపబడుతున్న ఎందరికో ఓ కాలేజీవారు డాక్టరేట్లు ఇచ్చారా?**
- **అసలు బైబిల్ కాలేజీలు ఇస్తున్న డిగ్రీలకు విలువుంటుందా? ఉంటే అవి ఎలాంటి కాలేజీలై ఉండాలి?**

## బౌన్సర్ల (బాడీగార్డుల) మధ్య బోధకులు!

**తదితర విషయాలపై సంచలనాత్మక వివరణలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో.**

## 'కాలం' లెక్క!

### విశ్వం ఆవిర్భవించి 15 వందల కోట్ల సంవత్సరాలైందని శాస్త్రజ్ఞుల లెక్క!



మన గుండె కొట్టుకొనేది ప్రతి సెకనుకు ఒకసారని మనకు తెలిసిందే! కాలాన్ని విశ్వం పుట్టుకవరకు శాస్త్రజ్ఞులు లెక్కించుటకు సెకనుని ఎన్నో వంతువరకు వాడుకొంటున్నారో తెలిస్తే ఆశ్చర్యం వేయక మానదు. ఆ లెక్క చూద్దామా మరి..!

- ❑ మన గుండె కొట్టుకొనే కాలం - **సెకను**
- ❑ కనురెప్పపాటు అంటే సెకనులో పదో వంతు - **డెసి సెకను**
- ❑ మెరుపు మెరిసే వేగం సెకనులో వందో వంతు - **సెంటీ సెకను**
- ❑ కెమేరాలో ఫిల్ము ఎక్స్‌పోజు అయ్యేది సెకనులో వెయ్యివ వంతు - **మిల్లి సెకను**
- ❑ సెకనులో పదిలక్షవ వంతు - **మైక్రో సెకను**
- ❑ కంప్యూటర్ రెండు 'నానో సెకన్ల' కాలంలో సాఫ్ట్‌వేర్ ఆదేశాన్ని గ్రహిస్తుంది. సెకనులో వంద కోట్లవ వంతు - **నానో సెకను**
- ❑ ఒక సెకనులో లక్ష కోట్లవ వంతు - **పికో సెకను.**

పికో సెకను కొలిచే పరిజ్ఞానం మనకుంది.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# గొప్పవారు

**గొ**ప్పవారెవరంటే లోకాన అనేక రకాలుగా జవాబులొస్తాయి. ఆధ్యాత్మికం, ధనం, చదువు, ఉద్యోగం, వ్యాపారం ఇలా ఒక్కొక్కరు ఒక్కోదాన్ని గొప్పగా ఎంచుతారు. దాన్ని కలిగున్నవారు గొప్పవారని నమ్ముతారు. ఎవరి వాదన వారిదే! ఆ వాదం, దానివల్ల వచ్చే వివాదం మనకక్కర్లేదు. గొప్పవారు ఎవరు అన్న ప్రశ్నకు మన జవాబేంటి? దీనికీ మరనేక జవాబులు రావచ్చు. వస్తాయి కూడా! అందుక్కారణం పైనే మనం చెప్పుకున్నాం. ఒక్కొక్కరిది ఒక్కోరకమైన అభిప్రాయమని. దాన్నిబట్టే వారి నిర్వచనముంటుంది. ఇదే విషయానికి 'శకపురుషుడు' జవాబెలా ఇచ్చారో చదివితే ఒకింత ఆశ్చర్యం కలుగక మానదు. పరలోక రాజ్యములో ఎవరు గొప్పని శిష్యులు ఆయన్ని అడిగారు. దానికాయన ఓ చిన్న బిడ్డను దగ్గరకు తీసుకొని ఇచ్చిన జవాబు **– మీరు మనస్సు మార్పునొంది చిన్న బిడ్డల వంటి వారైతేనేగాని పరలోకరాజ్యములో ప్రవేశింపరని నిశ్చయముగా చెప్పుచున్నాను. కాగా ఈ 'బిడ్డవలె తన్నుతాను తగ్గించుకొనువాడెవడో' వాడే పరలోక రాజ్యములో 'గొప్పవాడు'.** చిన్నపిల్లలు నిష్కల్మలు. మనం గిల్లినా గిచ్చినా మరు నిమిషంలోనే అది మరచి మన దగ్గరకు వచ్చేందుకు సంశయించరు. మనం చేసిందాన్ని మరచిపోతారు. మనల్ని నవ్వుతూ పరవశింపజేస్తారు. అన్యాయమేంటో తెలియదు. అక్రమాలన్నవి ఎరుగరు. దోపిడి దుర్మార్గాలకు తావేలేదు. ఆకలేస్తేనే ఏడుస్తారు. ఆకలి తీరితే తన మన భేదం లేకుండా ఎవరిచెంతకైనా చేరుతారు. వారిని ఆనందింపజేస్తారు. తమ బోసి నవ్వులతో బాధల్ని మరచిపోయేట్లు చేస్తారు. ఇలా చెప్పుకుంటూపోతే చాలానే ఉన్నాయి. ఇప్పుడాలోచించండి, శకపురుషుడైన యేసుక్రీస్తు తన శిష్యులకిచ్చిన జవాబులో ఎంత మర్మముందో! యేసు చెప్పినట్లు 'తన్ను తాను తగ్గించుకున్న' ప్రతివారు 'పరలోకరాజ్యం'లోనే గొప్పవారైతే.. 'నరలోక రాజ్యం'లో మరెంత గొప్పగా కీర్తినొందగలరోకదా! ఇది 'సత్య' సాక్ష్యము.

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై మరోసారి ఇవ్వడమైనది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బ్రదర్ వై.లీలా రవిరాజు

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట



**తాను సృష్టించినవాటిలో మనము ప్రథమఫలముగా ఉండునట్లు సత్యవాక్యము (యేసుక్రీస్తు) వలన మనలను తన సంకల్ప ప్రకారము కనెను ★**

ప్రకృతిలో ఉన్న సమస్త జీవకోటి పుట్టుక ఒకవంతైతే నరుని పుట్టుక మరో వంతు. సమస్త జీవులను భూమి పుట్టించినట్లు బైబిలు సాక్ష్యమిస్తుంది.

**దేవుడు-వాటి వాటి జాతి ప్రకారము జీవముగలవాటిని, అనగా వాటి వాటి జాతి ప్రకారము పశువులను పురుగులను అడవి జంతువులను భూమి పుట్టించుగాకని పలికెను; ఆప్రకారమాయెను.★**

దేవుని మాటలు ఎంతో ఉన్నతమైనవి, నిగూఢమైన సత్యాలు. బైబిలును చదివి గ్రహించగలిగితే ఇటువంటివి అనేకములు మనకు దేవుడు బయలుపరుస్తారు. సమస్త జీవకోటి భూమి నుంచే పుట్టించారని ఎంత స్పష్టంగా తెలియజేస్తున్నారో చూసారా! మనుష్యులు చెప్పిన మాటల్లో అస్పష్టత కన్పిస్తుందేమో గాని దేవుని మాటల్లో(బైబిల్లో) అస్పష్టత అన్నదే కానరాదు. బైబిల్లో చెప్పిన ప్రతిమాట కూడా గ్రహించగల్గితే అది మన అభివృద్ధికి దోహదపడుతుంది. అది గ్రహించకపోతే తప్పుడు మార్గంలో పడిపోతుంటాం. ఇప్పుడు అనేకుల్లో జరుగుతున్నదిదే! దేవుని ఉద్దేశ్యాన్ని గ్రహించక ఎవరికి ఇష్టమొచ్చినట్లు వారు బోధించి ఎదుటివారి ప్రశ్నలకు జవాబులివ్వలేక సతమతమై పోతుంటారు. అందువల్ల మాత్రమే మన దేవుని నామము అన్యజనుల మధ్యన దూషించబడుతుందన్న ప్రభువు మాట నెరవేరుతుందని గ్రహించాలి. మన వలన దేవునికి మహిమ రావాలే గాని దూషణ రాకూడదు. శాస్త్రవేత్తలు గత కొద్దికాలం క్రిందట 'నేలనుండే మనుగడ' అనే విషయాన్ని గ్రహించారు. చాలా పత్రికల్లో ప్రచురించబడ్డాయి కూడా. వారు కనుగొన్నది క్రీస్తుశకంలో. అనగా క్రీస్తు భూమిపై జన్మించిన 2 వేల సంవత్సరాల తర్వాత. గాని మనకైతే బైబిలును బట్టి క్రీస్తుకు పూర్వమే మోషే ద్వారా దేవుడు వ్రాయించిన ఆదికాండంలో చెప్పబడింది. మనం అనేక సార్లు ఈ వాక్యాన్ని చదివే ఉంటాం. చాలా మంది గ్రహించకపోవచ్చు. దేవుడు స్పష్టంగా 'భూమి పుట్టించుగాకని' వ్రాయించారు. దేవుడంత స్పష్టంగా వ్రాయించినా గ్రహించలేనివారి వల్లే విభేదాలు తలెత్తుతాయి. దేవుడు వ్రాయించిన దానికి అనేక కథలు అల్లుకుంటూ వారిష్టమొచ్చినట్లు కొందరు ప్రకటిస్తుంటారు. దేవుడు భూమినుండి సమస్త జీవకోటిని పుట్టించినట్లుగానే దేవుడు మానవున్ని చెయ్యవచ్చుకదాని ఆలోచిస్తే..... నేలమట్టితో నరున్ని నిర్మించి ఆయన జీవవాయువుని ఊదగా అని వ్రాయబడింది. అంటే మన శరీరం వచ్చింది భూమినుంచే గాని ఆత్మ వచ్చింది దేవుని నుండి. ఇక్కడ ఒకసారి ఆలోచిస్తే..... దేవుడు ఆత్మలకు తండ్రి. భూమిమీద ఉన్న ప్రతి జీవికి ఆత్మ అనేది ఉన్నదని దేవుడు లేఖనాల్లో బయలుపరుస్తూనే ఉన్నారు.

**జీవాత్మగల సమస్త శరీరులలో రెండేసి రెండేసి ఓడలోనున్న నోవాహు నొద్ద ప్రవేశించెను. ★**

జీవం ప్రతి జీవికి ఉంది. మరి మనకున్న ప్రత్యేకతేంటి? దీనిక్కూడా బైబిలే సమాధానమిస్తుంది. ఎందుకంటే దేవుడు సమాధానానికి కర్త. మనం జీవాత్మ కలిగియున్న వారము. అది చెప్పిన దేవుడు నమ్మదగినవాడు. కాబట్టి మనము జీవాత్మ కలిగియున్నామని బైబిల్లో చెప్పబడింది. అందువల్లే మనం ప్రత్యేకించబడినవారమని గ్రహించాలి. ప్రతి జీవిని భూమి చేసింది. మనలను మాత్రం దేవుడు తన పోలిక చొప్పున తన స్వరూపమున చేసి నాసికా రంధ్రములలో జీవాత్మ ఊదారని బైబిల్లో మాత్రమే చూడగలం.

**ఏలయనగా దేవుడు తన స్వరూపమందు నరుని చేసెను ★**

మనలను ఎక్కడ ప్రత్యేకించారో చూసారా! ఆయన స్వరూపమందు నిర్మించబడ్డాముకాబట్టే ఆలోచించే శక్తి, శాసించే శక్తి, దేనినైనా సాధించే ఆలోచన మనిషికి మాత్రమే ఉంది. దాన్ని బట్టే మనుష్యుల్లో అభివృద్ధి. ఎందుకంటే దేవుడు నరునికి మాత్రమే **"మీరు ఫలించి అభివృద్ధి చెంది విస్తరించండి"** అని చెప్పినట్లు బైబిల్లో చూస్తున్నాం. ఆ అభివృద్ధిలో లోపాల వల్లే నరజాతి అంతం మొదలైయింది. అభివృద్ధి దేవునిలో అయితే దేవుడు ఇంకా అభివృద్ధిచేస్తారు. గాని లోకంలో అభివృద్ధి చెందాలన్న యోచనతో దేవునికి అనేకులు దూరమైపోతున్నారు. దూరమైపోతున్నకొలది నరుడు నాశనానికి చేరువౌతున్నట్లే! దేవునికి విరుద్ధంగా చేసిన ఏ పనైనా నిలబడదు. అందుకే అనేకమైన ప్రకృతి వైపరీత్యాలు. దేవునిలో అభివృద్ధే మనకు మనవారికి శ్రేయస్కరమని మనం ఎరిగితే అదే మన అభివృద్ధికి తొలిమెట్టు. తదనుగుణంగా జీవిస్తూ క్రిందున్న దేవుని మాటను బట్టి ఆయన్ని స్తుతిద్దాం.

**ఆయన నిన్ను సృష్టించిన తండ్రికాడా? ఆయనే నిన్ను పుట్టించి స్థాపించెను. ★**

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?!:**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

4 క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 16-30 ఏప్రిల్ 2017

## యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాలో చేరిన
# క్రీస్తు జన్మస్థలం

ఐక్యరాజ్య సమితిలో ఒక అంగమైన యునెస్కో (ఖచీ×జుణ చీూ×ూచీూ జుణఖజూు×ూచీూూ, రాజ×జుచీ×ఖీ×జ ూచీణ జఖూుఖ=- ూూ ా=+ూచీ×ూూ×ూచీ) వారసత్వ కట్టడాలను, స్థలాలను గుర్తించటంలో భాగముగా ప్రపంచ వారసత్వ స్థలాలు/కట్టడాలును గుర్తించి వాటిని జాబితాలో చేరుస్తుంది. ఈ జాబితాలో స్థానం పొందిన ప్రపంచ ఖ్యాతిగాంచిన పురాతన కట్టడాలు, స్థలాలలో జీర్ణావస్థలో వున్నవాటిని పునరుద్ధరించి వాటిని పరిరక్షించే భాధ్యత స్వీకరిస్తుంది.



కె.చిట్టిబాబు
(డైరెక్టర్, పురాతత్వ మరియు పరిశోధనశాఖ) విశాఖపట్నం.

యునెస్కోలో రష్యా రాయబారి ఎలినోరా మిత్రాపనోవా అధ్యక్షతన జరిగిన 36వ ప్రపంచ వారసత్వ సంపద కమిటీ సమావేశాలు దాదాపు రెండు వారాల పాటు కొనసాగి జూన్29, 2012 తేదీన జరిగిన ముగింపు సమావేశములో ఇశ్రాయేలు, అమెరికా దేశాలు వ్యతిరేఖించినప్పటికి జరిగిన రహస్య ఓటింగ్‌లో 13-6 ఓట్ల ఆధిక్యతతో బెత్లేహేము చర్చి లేక 'చర్చి ఆఫ్ నేటివిటి'గా పిలువబడుతున్న క్రీస్తు జన్మస్థలం ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో చేత గుర్తింపబడి వాటి జాబితాలో చేర్చటం జరిగినది. ఇట్టి చర్య ప్రపంచ క్రైస్తవ చరిత్రలో ఒక సంతోషకరమైన ఘట్టం.

ప్రాచీన కాలమునుండి తరతరాలుగా నిరంతరాయంగా ఆరాధనలతో కొనసాగుతున్న ఈ బాసిలికాగా పిలువబడే 'చర్చి ఆఫ్ నేటివిటి' పాలస్తీనా భూభాగములోగల బెత్లేహేము పట్టణంనందు గలదు. ఈ ప్రాచీన దేవాలయము క్రీ.శ. 326సం౹౹లో కానిస్టటైన్ మరియు అతని తల్లి హెలెన్‌చే క్రీస్తు జన్మించిన గుహ యొక్క పై భాగమున క్రీస్తు జన్మ స్థితికి సూచికగా ఈ బాసిలికా నిర్మాణము చేపట్టియున్నారు. ఈ నిర్మాణమును అతి పవిత్రమైన బాసిలికాగా క్రైస్తవులు గుర్తించి ఇచ్చట ఎడతెగక ఆరాధనలు జరుపుతూ వుంటారు. ఇచ్చటనే క్రీస్తు జన్మించినాడన్నది తరతరాల క్రైస్తవవిశ్వాసము. ఈ బాసిలికా నిర్మాణము క్రీ.శ. 326లో ప్రారంభమై క్రీ.శ.565సం౹౹నకు పూర్తి గావింపబడినది. నేటికి ఈ బాసిలికా 'చర్చి ఆఫ్ నేటివిటి'గా పిలువబడుతున్నది. ఈ స్థలము నేటికి క్రైస్తవులకు, ముస్లింలకు పవిత్ర యాత్రస్థలముగా విలసిల్లుతుంది.

ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో చేత గుర్తింపబడి, వాటి జాబితాలో చేర్చబడిన మొట్టమొటది పాలస్తీనా కట్టడం ఈ 'చర్చి ఆఫ్ నేటివిటి'. అంతే కాకుండా ఈ దేవాలయమును అత్యంత ప్రమాదకర పరిస్థితిలోవున్న ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితోలో ఒకటిగా చేర్చి ఈ బాసిలికాను పరిరక్షించుటకు యునెస్కో తీసుకున్న నిర్ణయాలు, చేపడుతున్న చర్యలు శ్లాఘనీయం.

నజరేయుడైన యేసుక్రీస్తు జన్మస్థలమును ధృవీకరించుతూ జస్టిన్ మార్టియార్ (క్రీ.శ.100-165)అనే అపోస్తులుడు తన పుస్తకములో పవిత్రమైన యేసుక్రీస్తు కుటుంబము బెత్లేహేము పట్టణ చివరనగల గుహలోనికి శరణార్థులుగా వచ్చియున్నారని యేసేపు ఈ గుహలో నివాసము ఏర్పాటు చేసికొనినట్లు, యేసు జన్మించిన తరువాత ఒక పశువుల తొట్టిలో బాలయేసును ఉంచినట్లు, ఆరేబియా నుండి వచ్చిన 'మాగి' అనే స్త్రీ బాలయేసును కనుగొనెనని ఆరిజన్ అలెగ్జాండ్రియా (185-254)తన రచనలో పేర్కొన్నాడు.

బెత్లేహేము నందుగల ఈ గుహలో ఏ ప్రాంతమందు యేసు జన్మించిన తరువాత ఆ శిశువు పొత్తి గుడ్డలతో చుట్టబడి తొట్టెలో పరుండ బెట్టిన ప్రదేశాలపై కొంత అస్పష్టత ఉన్నప్పటికి, క్రైస్తవులు ఒకే విశ్వాసములో వున్నారు. అదేమనగా నజరేయుడైన యేసుక్రీస్తు ఈ గుహలోనే జన్మించినాడని. ఇది రూఢి పరచుకొని తమ ఆరాధనలు ఈ ప్రాంతములోనే నిరంతరం జరుపుతున్నారు.

క్రీ.శ.420సం౹౹లో జెరేమో అనే చర్చి ఫాదర్ బెత్లేహేములో మరణించినారు. ఈయన తన జీవితకాలములో జరిగిన సంఘటనలు గురించి చెప్పిన దానిని బట్టి ఒకానొక కాలములో యేసుక్రీస్తు జన్మించిన ఈ పవిత్ర గుహను, యేసుక్రీస్తు జ్ఞాపకాలను చెరిపివేయాలనే ఉద్దేశముతో అదోనీస్-తాముజ్ అనే అన్యదేవతను ఈ గుహలోని ఒక భాగమునందు ప్రతిష్టించినట్లు చెప్పియున్నారు.

ఈ 'చర్చి ఆఫ్ నేటివిటీ' గుహ అంతార్భగము లేక బాసిలికా క్రింది భాగమునగల గుహలో క్రీస్తు జన్మస్థలమును గుర్తించగా, ఈ స్థలము బలిపీఠము(ూూూ=)నకు క్రింది భాగములో 14 వెండితో చేసిన తారలతో గుర్తింపబడి ఆ తారల చుట్టూ వెండి దీపాలతో అలంకృతమైనది. ఈ బలిపీఠము యొక్క ఆచారవ్యవహరాలన్నింటిపై ఆర్మేనియన్ అపోస్తలిక్ ప్రభావము ఉన్నప్పటికి ఇక్కడ ఆరాధనకు అన్ని శాఖలువారు నిర్వహిస్తారు. ఈ గుహలోగల మరియొక బలిపీఠము ఉన్న ప్రాంతములో బాలయేసుని పశువుల తొట్టిలో పరుండబెట్టిన ప్రాంతముగా గుర్తించబడింది. ఈ ఆల్టర్ ఆచారవ్యవహారాలు రోమన్ కేథలిక్ వారిచే నిర్వహించబడుతుంది.

ప్రస్తుతము ఈ బాసిలికా 'చర్చి ఆఫ్ నేటివిటీ' ప్రమాదకర స్థితిలోవున్న వంద పురాతన కట్టడాలలో ఒకటిగా 2008సం౹౹లో వరల్డ్ మాన్యుమెంట్స్ ఫండ్‌చే గుర్తింపబడియున్నది. ఈ కప్పునకు వాడిన కొయ్య దూలములు వర్షమునకు తడిచి కుళ్ళిపోయి విరిగి కూలిపోవుటకు సిద్ధంగా ఉన్నవి. వీటిని 19వ శతాబ్దంలో అమర్చిన తరువాత ఇంతవరకు వాటిని తొలగించి వాటి స్థానములో క్రొత్త వాటిని అమర్చియడంలేదు. దీని వలన చర్చిరూఫ్ కూలిపోయే ప్రమాదకర పరిస్థితిలో ఉంది. దీని వలన ఆలయములోగల క్రీ.శ.12వ శతాబ్దానికి చెందిన మోజాయిక్స్ మరియు పెయింటింగ్స్ పాడైపోతున్నవి. వర్షపునీరు దూలాలగుండా లోనికి ప్రవేశించుటవలన కరెంటు షార్ట్ సర్క్యూట్ జరిగే ప్రమాదము పొంచియున్నది. అలాగే క్రీ.శ.1834లో ఈ ప్రాంతములో సంభవించిన భూకంపము లాంటిది తిరిగి ఇక్కడ సంభవించినట్లైయితే ఘోరమైన పెనుముప్పు ఈ బాసిలికాకు తప్పదు.

ఈ 'చర్చి ఆఫ్ నేటివిటీ'కి సంరక్షకులుగా ఉంటున్న గ్రీకు ఆర్థోడెక్స్ చర్చి, ఆర్మేనియన్ చర్చి మరియు ఫ్రాన్స్ సికాన్ ఆర్డర్‌వారు కలసి సంయుక్తముగా ఈ బెత్లేహేము చర్చిని సంరక్షించుకోవలసిన అవసరము ఏర్పడినది. అలాగే ఇశ్రాయేలు మరియు పాలస్తీనా ప్రభుత్వ అధికార సంస్థలు సంయుక్తముగా ఈ బాసిలికాను సంరక్షించుకోవలసిన అవసరత ఏర్పడినది. క్రీ.శ.2010సం౹౹లో పాలస్తీనా అధికారిక సంస్థ ఈ బాసిలికా పరిరక్షణ కోసం మల్టి మిలియన్ డాలర్లు ఖర్చుతో పరిరక్షణ పనులు చేపట్టడానికి ప్రణాళిక రూపొందించినట్లు అధికార ప్రకటన విడుదల చేసియుండుట గమనార్హము.

ఇటువంటి ప్రమాదకర స్థితిలోఉన్న 'చర్చి ఆఫ్ నేటివిటీ'ని సంరక్షించే ఉద్దేశ్యముతో యునెస్కోవారు ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించి వాటి జాబితాలో దీనిని చేర్చటంవలన క్రైస్తవ సమాజము వ్యక్తపరచింది.. ఇకనైన ఈ పవిత్ర బెత్లేహేము ఆలయము యునెస్కోవారి చేతులలో భద్రముగా పరిక్షింపబడుతుందని ఆశించుదాం.

# శ్రమ, బాధల్లో ఓదార్పుకో సాక్ష్యం హన్నా జీవితం

**బై**బిల్ గ్రంథమందు అనేకమంది స్త్రీలను దేవుడు తన పరిచర్యలో (పనిలో) వాడుకున్నట్లుగా చూస్తాము. అయితే ఒక స్త్రీని గూర్చి ధ్యానము చేద్దాము. ఆవిడెవరో కాదు కాని హన్నా!

ఎఫ్రాయము మన్యము నందు రామతయిమ్సోలేము పట్టణము నందు ఎల్కానా నివసించేవాడు. ఆయనకిద్దరు భార్యలుండేవారు. మొదటి భార్య హన్నా, రెండవ దాని పేరు పెనిన్నా. ప్రతీ ఏట బలి అర్పించుటకు షిలోహునకు ఎల్కనా తన భార్యయైన పెనన్నా మరియు పిల్లలతో పాటు హన్నా కూడా తీసుకెళుతున్నారు. హన్నా ప్రతీయేటా ఈ సందర్భములో ఏడ్చుచూ వస్తుంది. ఎందుకంటే హన్నాకు పిల్లలు లేరు.



డా.లూక్
విశాఖపట్నం

బైబిల్‌లో మనము చూస్తే హన్నాకు ఉన్న సమస్య పెద్దదే. కారణము భర్త దగ్గర ఆమె ప్రేమ, ఆదరణ పొందలేకపోతుంది, కుటుంబములో గౌరవము లేనిదానిగా ఉంటుంది. సమాజములో గుర్తింపు లేని దానిగా 'గొడ్రాలు' అనే నిందను మోస్తాఉంది. ఆ దినాలలో పిల్లలు యెహోవా ఇచ్చిన ఆశీర్వాదమునకు గుర్తుగా ఉంటుంది. **ఆదాము తన భార్యయిన హవ్వను కూడినప్పుడు ఆమె గర్భవతియై కయీనును కని యెహోవా దయవలన నేనొక మనుష్యుని సంపాదించుకొన్నాననెను (ఆది.4:1) కుమారులు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము గర్భఫలము ఆయన ఇచ్చు బహుమానమే (కీర్తనలు 127:3)**

హన్నా బాధ మనుష్యులకు చెప్పుకుంటే తీరేది కాదని ఆలోచన చేసి షిలోహులోని **దేవుని మందిరములో దేవుని సన్నిధిలో ప్రార్థన చేసే స్త్రీగా ఉంది.** బహుదు:ఖ క్రాంతురాలై తన వేదన, ఆ బాధ ఆవేదన హృదయములో ఉన్నదంతా ప్రభు సన్నిధిలో మొర పెట్టుకుంది. (1 సమూయేలు 1:10) హన్నా నా ఆత్మను యెహోవా సన్నిధిని కుమ్మరించుకొనుచున్నాను అంటుంది. ఆమె బాధ, శ్రమ, ఆవేదన తీర్చగలిగినవాడు ఆ దేవుడొక్కడే అన్న విషయం గుర్తించింది. దైవ సన్నిధిలో విలపిస్తుంది.

**యెహోవా ఆమెను జ్ఞాపకము చేసికొనెను (1 సమూ1:20).** దేవుడు హన్నా ప్రార్థన విన్నాడు. ఆ ప్రార్థన ఆమె యొక్క హృదయ వేదన విని, ఆమె అడుగుతున్న (కుమారుడు) విషయములో ఉద్దేశ్యమును గుర్తించాడు. ఆమె బాధను ఉద్దేశ్యమును గుర్తు చేసుకున్న దేవుడు ఆమెకు ప్రతిఫలమివ్వడానికి జ్ఞాపకము చేసుకున్నాడు. హన్నా ఇంతకాలము ఏ కుటుంబము మధ్యలో ఏ సమాజము మధ్యలో తను తల యెత్తుకొనలేక, అగౌరవముగా చూడబడిందో అక్కడే దేవుడు ఆమెను ఆశీర్వదించాలని జ్ఞాపకము చేసుకున్నాడు.

**హన్నా నేను యెహోవాకు మ్రొక్కుకొని వీనిని అడిగితిని నను కొని వానికి సమూయేలను పేరు పెట్టెను (1 సమూయేలు 1:20).** హన్నా దేవుని వలన ఒక బహుమానము పొందుకున్నది. ఒక స్వాస్థ్యము పొందుకుంది. అదే బాలుడైన సమూయేలు. సమూయేలును పొందుకున్న హన్నా నా నిందను నా అవమానాన్ని దేవుడు తీసివేసాడనే ఆనందముతో షిలోహు మందిరమునకు బల్యర్పణ ఇవ్వడానికి ఈసారి ఎంతో సంతోషముతో వెళ్ళింది.

**హన్నా - నేను ఆ బిడ్డను యెహోవాకు ప్రతిష్టించుచున్నాను. తాను బ్రతుకు దినములన్నిటిని వాడు యెహోవాకు ప్రతిష్టింతుడని చెప్పెను. ఆ విధముగా సమూయేలును యెహోవాకు ప్రతిష్టించి దైవజనుడైన ఏలికి అప్పగించెను. బాలుడైన సమూయేలు ఏలీ యెదుట యెహోవాకు పరిచర్య చేయుచుండెను (1 సమూయేలు 3:1).** హన్నా ఏ మాట అయితే దేవునికి ఇచ్చినదో ఆ మాట ప్రకారము చేసినది.

పై విషయాలను ఆలోచన చేస్తే హన్నా ఆమె యొక్క శ్రమ, దు:ఖములో ఉన్నప్పుడు, యెహోవా వద్దకు వచ్చి మొఱ్ఱ పెట్టి ఆమె ఆత్మను యెహోవా సన్నిధిలో క్రుమ్మరించుకునినప్పుడు ఆమె మొఱ్ఱను బట్టి దేవుడు ఆమెకు కుమారుడ్ని ఇవ్వగా తిరిగి హన్నా సంతోషము ఆ బాలుడ్ని దేవునికి ప్రతిష్టించింది.

హన్నావలె నీకుండే శ్రమ, బాధను బట్టి దేవుని సన్నిధిలో నీవుండి మొఱ్ఱ పెట్టితే నీ ఆత్మను ఆయన సన్నిధిలో క్రుమ్మరించగలిగితే, హన్నాకు తన ఫలమును దయచేసిన దేవుడు ఈ దినము నీకు కూడా ప్రతిఫలమివ్వడానికి నీ శ్రమ, దు:ఖము తీసివేయడానికి చూస్తున్నాడు. సహోదరీ ! నీవు సిద్ధమేనా.

దేవుడు మిమ్మును దీవించు గాక ఆమెన్.

## భార్యను విడిచినవాడు క్రైస్తవుడే కాడు!

- ❑ క్రైస్తవుడే కానివాడు బోధించేదేంటి?
- ❑ వాడి బోధలూ వాడికి తగ్గట్లే ఉంటాయి
- ❑ అవే వింటున్నవారి బతుకులూ తుదకు అలానే కాగలవు
- ❑ వాడేమి విత్తితే అవే మొలకెత్తుతాయి. ఆ పంటనే విన్నవారు కోయక తప్పదు
- ❑ "మీరేమి వినుచున్నారో చూచుకొనుడి" అని యేసు మనల్ని హెచ్చరించారు.

దైవానుకూలమైన బోధను తన జీవనంలో కనబర్చారు యేసు. ఆయన జీవించి చూపారు.. చెప్పారు. కాబట్టి ఆయనలా జీవించాలని ఆశకలిగి జీవిస్తూ బోధించేవారి బోధలే మనం వినాలి. ఆ బోధలే మనల్ని, మనద్వారా సమాజాన్నీ ప్రభావితం చేయగలవు.. చేస్తాయి! అందువల్ల బోధకుల బోధల్ని బట్టి మాత్రమే ఘనపరచక.. వారి బతుకుల్నీ పరీక్షిస్తుండాల్సిందే అంటున్నారు వాక్యాసక్తిపరులు.

మనం మాదిరిగా తీసుకుని అనుసరించాల్సింది యేసు జీవితాన్ని మాత్రమేగాని ఏ బోధకుడు / బోధకురాలి జీవితం కారాదంటూ హితవు పలుకుతున్నారెందరో! అలా హితవు పలికే వారిసంఖ్య రానురాను పెరుగుతోంది. అదో శుభపరిణామం. అందుకు దేవునికి స్తోత్రము.

\- బ్రదర్ వైకెయార్

**భార్యను పరిత్యజించుట నాకు అసహ్యమైన క్రియ... ★**

## లోకోక్తులు

➤ **తన వృత్తిని పవిత్రంగా, గౌరవంగా భావించే వ్యక్తి ఒక క్షణం కూడా సోమరిగా ఉండలేడు. - గాంధీజీ.**

➤ **పిల్లల్లో ఏదైనా మార్పుతీసు కురావాలంటే అది పెద్దలను కూడా మార్చగలదా లేదా అని పరిశీలించుకోవాలి. - కార్ల్ జంగ్**

16-30 ఏప్రిల్ 2017

క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# దేహవిమోచనము

**ఆత్మ యొక్క ప్రథమ ఫలముల నొందిన మనము దత్తపుత్రత్వము కొరకు అనగా మన దేహముయొక్క విమోచనము కొరకు కనిపెట్టుచు మనలో మనము మూలుగుచున్నాము. రోమా 8:23.**

దైవజనుడైన పౌలు ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసముంచినవారు, తమలోతాము మూలుగుచున్నారు అని వ్రాయుచున్నాడు. వారు దేని కొరకు మూలుగుచున్నారు? **దేహము విమోచన కొరకు (Redemption of Body).** దేహవిమోచన అనగా క్షయమైన ఈ శరీరం అక్షయతను ధరించుకొనే అనుభవం. ప్రభువైన యేసుక్రీస్తు మేఘమండలముల మీదికి వచ్చినప్పుడు మనము వధువు సంఘముగా ఆయనతో విందులో పాల్గొనే ఆ ఉన్నతమైన అనుభవం. ఈ లోకములో ఉన్నవారు కూడా మూలుగు చున్నారు. ఎందుకు? జీవితకాలమంతా ప్రయాసపడినా తమకు సంతృప్తి కలుగజేయని లోకసంబంధమైన వాటికొరకు. వారి మూలుగులు, సణుగులు ఆత్మను దుఖపరుస్తాయే గాని, వాటివలన ఏ ప్రయోజనము ఉండదు. **మనోద్ణుఖమువలన ఆత్మ నలిగిపోవును కదా!** ఈలాటి సణుగులు, సంశయాల వలననే అరణ్య యాత్రలో ఇశ్రాయేలీయులలో అనేకులు కూలిపోయారు. లోకసంబంధమైనవి నిజమైనవి కావు, అవి శాశ్వతమైనవి కావు. ఈ లోకములో ఉన్నదంతయూ శరీరాశము, నేత్రాశయు, జీవపుడంబమును తండ్రివలన పుట్టినవి కావు; అవి లోకసంబంధమైనవి. **1 యోహాను 2:6.** అయినా నేటి దినాలలో ప్రజలు నిరంతరము నిలుచువాటికొరకు ప్రయాసపడరు గాని, గతించిపోవువాటి కొరకు ఎంతో ప్రయాసపడుట శోచనీయం.

పాఠకులారా! దేవుని ప్రజలు ఆత్మలో మూలుగుచుండుట ద్వారా కలిగే ఆశీర్వాదమేమిటో గమనించండి. దైవజనుడైన పౌలు థెస్సలోనీకయ సంఘాన్ని గూర్చి ఇలా ప్రార్థిస్తున్నాడు. **"మీ ఆత్మయు, మీ జీవమును, మీ శరీరమును మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడయందు నిందారహితము గాను, సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడును గాక" 1 థెస్స 5:23**

దేవుడు తన స్వరూపమందు తన పోలిక చొప్పున నరుని సృజించాడు కదా! దేవుని మనస్సు కలిగియుండవలసిన నరుడు ఆదిదంపతుల అవిధేయతవలన పాపమునకు దాసుడై, క్రొత్త క్రొత్త పాపాలను కనిపెట్టి తన హృదయములో నింపుకుంటున్నాడు. అందువలననే **"హృదయము మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధికలది"** అని **యిర్మీయా "వ్యాధికలది"** అని యిర్మీయా భక్తుడు చెప్పుచున్నాడు. అంతమాత్రమే కాక "నరుల హృదయతలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదని చూచాను'' అని దేవుడే చెప్పుచున్నాడు. అది. 6:5. ఈ రోజుల్లో మానవుని హృదయస్థితి మరింతగా పాపపు మురికితో నిండియున్నది. అట్టి ఘోరహృదయముతోనే పుణ్యము సంపాందించుకొని, స్వర్గమును చేరవలెనని మానవుడు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాడు. **"పాపము పరిహారింపడబకుండా స్వర్గథామము చేరుకొనట అసాధ్యము"** అయినా అట్టి భక్తినే చేస్తూ నిత్యనరకానికి పాత్రులవుచున్నారు. కొందరు తెలిసి, తెలసి ఊబిలో దిగి, అనేకులను ఊబిలోనికి దింపుచున్నారు. ఎంత ఘోరమో ఆలోచించండి. మానవ నిర్మాణములో ఆత్మ **(Spirit),** జీవము **(Soul),** శరీరము **(Body)** అనునవి మూడు భాగములు. అలాగే రాబోయే నూతన సృష్టి నూతన అవకాశము, నూతన భూమి, నూతన యెరూషలేము అను మూడు భాగాలుగా ఉంటుంది. ఆత్మ దేవుని సంగతులను గ్రహిస్తుంది; జీవము మానవ సంబంధమైన సంగతులను గ్రహిస్తుంది. శరీరము లౌకిక సంగతులను గూర్చిన స్పృహ కలిగియుంటుంది. ప్రభువు రాకడ వరకు ఆత్మ, జీవము, శరీరము నిందారహితముగా కాపాడుకున్నవారే, ప్రభువు కాపాడునంతగా ఆత్మీయతలో ఎదిగినవారే **కడవరి రక్షణ** లేదా **దేహవిమోచన** పొందగలరని పరిశుద్ధ గ్రంథం సెలవిస్తుంది. విమోచింప శక్తిలేని భక్తిచేయుట వ్యర్థమని కూడా పౌలు పలుమార్లు హెచ్చరించాడు. కనుకనే **"సహోదరులారా, పరిశుద్ధమును, దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించు కొనుడని" బ్రతిమాలుచున్నాడు. రోమా 12:1.**


బిషప్.ఎం.ఎ.పాల్

దేహవిమోచన కొరకు మూలుగుచున్న మనము సాధించునది ఏమిటి? మనము మూలుగుచున్నది మనుజాశలు, లోకాశల నిమిత్తము కాదు గాని, నిత్యరాజ్యము కొరకు మూలుగుచున్నాము. ఆ రాజ్యములో చేరుట వలన ప్రయోజనమేమిటి అని ఆలోచించేవారు లేకపోలేదు. **నిత్యరాజ్యము - అది శాశ్వత రాజ్యము. ఆ రాజ్యమునకు అధిపతి దేవాదిదేవుడే. అక్కడ మరణము ఉండదు, దుఃఖము ఉండదు, వేదన ఉండదు, ఆకలిదప్పులుండవు, శాపగ్రస్తమైనదేదియు ఉండదు. ప్రతివాని కన్నుల భాష్పబిందువులు తుడిచివేయబడతాయి. దేవుని దాసులు ఆయన ముఖదర్శనము చేయుచు యుగయుగములు ఆయనతో జీవిస్తారు. ప్రకటన 21:4, 22:3,4.**

ఎంతటి సంతోషకరమైన శుభవర్తమానమో ఆలోచించండి. కనుక విమోచన దినమువరకు అనగా ఆయన రాకడను తేరిచూచుచు, ఆయనను కలసికొనుటకు సమర్థులమైయుండాలి.

కొందరు మనము నిత్యము దేహవిమోచన కొరకు మూలుగుచునే యుండవలెయునా? తిరిగి జన్మించాము కదా? నీతిమంతులుముగా తీర్చబడ్డాము కదా? సరిపోదా? అనుకుంటారు. ఈ ప్రశ్నలకు జవాబులను శ్రద్ధగా చదువువలెనని నా విన్నపము.

### 1. తిరిగి జన్మించుట
### (Regeneration)

ఈ అనుభవము పొందినవారు దేవుని కుటుంబములో సభ్యులౌతారు. "తన్ను ఎందరంగీకరించెదరో వారికందరికి అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.'' యోహాను 1:12

### 2. నీతిమంతులుముగా తీర్చబడుట
### (Justification)

మనము దేవునితో సమాధానము గలవారమై ఆయన సన్నిధిలో నిలచియుండు స్థితిని తెలియజేయుచున్నది. విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియున్నాము. రోమా 5:1.

### 3. ప్రత్యేకింపబడుట
### (Sanctification)

దేవుడు మానవుని తన కొరకు, తన ద్వారా పాపమునుండి ప్రత్యేకపరచుకున్నాడు. ఎందుకు? పరిశుద్ధమైన జీవితం అనగా దేవునికి ఇష్టమైన జీవితం జీవించాలని. "పరిశుద్ధతలేకుండా ఎవడును ప్రభువును చూడలేడు'' హెబ్రీ 12:14. పాపమునుండి ప్రత్యేకింపబడుట ద్వారా ఒక వ్యక్తి గుణగణాలు పూర్తిగా మార్పునకు గురి అవుతాయి. అనగా అతడు దేవుని గుణాతిశయములను ప్రత్యక్షపరుస్తాడు.

### 4. దత్తపుత్రాత్మ
### (Spirit of adoption)

దత్తత స్వీకారం ద్వారా ఒక వ్యక్తి కుటుంబములో నూతన స్థానాన్ని పొందుతాడు. అనగా అతడు "దత్తపుత్రుడవుతాడు, అతడు చట్టపరమైన వారసుడు అవుతాడు.

దేవుని ఆత్మచేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులై యుందురు; అనగా ఆత్మచేత నడిపింపబడువారు దత్తపుత్రాత్మను పొందియున్నారు. రోమా 8:14, 15.

దత్తత ద్వారా కుమారులమైన మనలోనికి నాయనా! తండ్రీ! అని మొరపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు పంపెను. గలతీ 4:6. ప్రియులారా! ఈ ఆత్మ మన పక్షమున విజ్ఞాపనము చేయగా మనము మూలుగుచున్నాము. దత్తపుత్రత్వము పొందలేనప్పుడు దేహవిమోచన అసాధ్యము అని లేఖనములు సెలవిస్తున్నాయి.

### 5. విమోచనము
### (Redemption)

అత్యున్నతుడైన దేవుని పిల్లలమై, దత్తపుత్రాత్మను పొంది ఆయనకు వారసులమైన మనము; దేహములో నివసించుచున్నంత కాలము ప్రభువునకు దూరముగా ఉన్నామని ఎరిగియుండి; దేహమును విడిచి పెట్టి ప్రభువునొద్ద నుండుటకు ఇష్ట పడుచున్నాము (2 కొరింథి 5:7,8). నిరంతరము దేవుని సన్నిధిలో నివసించాలనే ఆశ మనలను తొందర చేయుచుండగా ధైర్యము గలవారమై దేహవిమోచనము కొరకు కనిపెట్టుచున్నాము. ఇది దత్తపుత్రత్వమునకు క్రియారూపక సాదృశ్యము. కుమారులు, కుమార్తెలు అని పిలువబడుచున్న మనము దేహవిమోచన ద్వారా నిజమైన వారసులమవుదుము. ఇది శుభప్రదమైన నిరీక్షణ. ఇట్టి నిరీక్షణ గలవారమై మనము భక్తిలో ముందుకు సాగాలి.

పాఠకులారా! మనము మూలుగుచున్నది, మూలుగవలసినది దేనికొరకో అర్థమైనది కదా! దైవజనుడైన పౌలు సెలవిచ్చినట్లుగా మనము దత్తపుత్రత్వము కొరకు, తద్వారా పొందబోవు దేహవిమోచనము కొరకు మూలుగుచున్నాము. దేవునికి స్తోత్రం!

ఇప్పటివరకు మనుష్యులే మూలుగుచున్నారు అని మనకు తెలుసు. కానీ సృష్టి యావత్తు మూలుగుచున్నదని రోమా 8:20-22లో చదువగలము. సృష్టిమూలుగుట, ప్రసవవేదన పడుట ఏమిటి? దేనికొరకు? నాశనమునకు లోనైన దాస్యములోనుండి విడిపింపబడి, దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యము పొందుదునను నిరీక్షణ గలదై స్వేచ్ఛగా కాక, దానిని లోబరిచిన వాని మూలముగా వ్యర్థపరచబడెను గనుక సృష్టియావత్తు ఇదివరకు ఏకగ్రీవముగా మూలుగుచూ ప్రసవవేదన పడుచున్నదని ఎరుగుదుము. దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు సృష్టి మూలుగుచున్నది. ఆ మూలుగు ఎలా ఉన్నది అంటే ప్రసవవేదనపుడు తల్లి మూలుగు వలె ఉన్నది. దేనికొరకు ఈ ప్రసవవేదన అని అడిగితే, దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యము పొందుదునను నిరీక్షణతో. గమనించారా! కుమారత్వములోని ఉన్నతమైన అనుభవము లోనికి మనము నడిపించబడాలని, సృష్టి యావత్తు మూలుగుచున్నది. ప్రియులారా! మనము ఎంత శ్రేష్టమైన వారమో ఆలోచించండి.

మూలుగుచున్న వారిలో మరియొకరు 'పరిశుద్ధాత్మ దేవుడు'. ఉచ్చరింపశక్యము కాని మూలుగులతో ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచు, దేవుని చిత్తప్రకారము, పరిశుద్ధుల కొరకు విజ్ఞాపనము చేయుచున్నాడు. రోమా 8:26,27. పరిశుద్ధులు సంపూర్ణులగుట ద్వారా వారు తన మహిమలో ప్రవేశింపవలెనని ఆత్మ విజ్ఞాపన చేయుచున్నాడు. దేవుడు తనను ప్రేమించిన వారిని పిలిచాడు; పిలిచిన వారిని నీతిమంతులనుగా తీర్చాడు; నీతి మంతులనుగా తీర్చిన వారిని మహిమపర్చాడు అని రోమా 8:28,29,30లో వ్రాయబడింది. ఈ మహిమ పరచబడటం అను అనుభవం యేసుక్రీస్తును విశ్వసించిన ప్రతి ఒక్కరి జీవితపు చివరిఘట్టం. అపోస్తలుడైన పౌలు మాకు ఎదురైన శ్రమలను, నిందలను తప్పించుకోవాలని మేము ప్రయత్నించుట లేదుగాని, అగ్నివంటి శ్రమలనైనను భరించుటకు మేము సిద్ధముగా ఉన్నాము. ఆలాగు సిద్ధపడుటకే మేము మూలుగుచున్నామని సెలవిస్తున్నాడు. సాధారణముగా శ్రమలు తప్పించుకోవాలి గాని, సహించుటవలన ప్రయోజనమేమిటి? అని ఒక వ్యక్తి ప్రశ్న! ప్రియులారా,! యేసుక్రీస్తు దేవుని కుమారుడైయుండి కూడా శ్రమలు సహించి, విధేయత నేర్చుకున్నాడు. శ్రమలు మనకు విధేయత నేర్పుతాయి. అవిధేయత వలన మానవునికి మరణము ఎలా సంప్రాప్తమైందో, విధేయత వలన నిత్యజీవము అనుగ్రహింపబడినది. ఆ నిత్యజీవపు అధిపతి ప్రభువైన యేసుక్రీస్తు. పరిశుద్ధులు శ్రమలకు భయపడక, విసుగక, సహిస్తూ సంపూర్ణులవ్వాలని, అంతమందు వారు మహిమ పర్చబడాలని అనగా నిత్యమహిమలో చేర్చబడాలని పరిశుద్ధాత్ముడు మూలుగుచున్నాడు.

స్నేహితులారా! 'మూలుగుట' అను అనుభవములో ఇమిడియున్న దేవుని ఉన్నతమైన ఆలోచనను గూర్చి చదివారు కదా! మరి మీరు వేటికొరకు, దేనికొరకు మూలుగుచున్నారు? లోకసంబంధమైన వాటికొరకా? నిత్యత్వపు విలువల కొరకా? మీరు దత్తపుత్రత్వము కొరకు, దేహవిమోచన కొరకు, మహిమలో ప్రవేశము కొరకు నిత్యము మూలుగుచుండవలెనని, పరిశుద్ధాత్ముడు మీకు సహాయము చేయవలెనని నా ప్రార్థన.

### ప్రార్థనా ఫార్ములా

లోక రీతిగా మనము పొందిన వాటిని బట్టి స్తుతి చెల్లిస్తాము. ఆత్మీయులైనవారి స్థితి దీనికి భిన్నంగా ఉండాలి. అడిగి, స్తుతించి, పొందుకొని, దేవునిని స్తుతించాలి. అపోస్తలుడైన పౌలు ఇలా వ్రాస్తున్నాడు - దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి'' (ఫిలిప్పీ 4:6). మనము ఏదైనా దేవున్ని అడిగి దానిని బట్టి దేవునికి వందనాలు చెల్లించాలి. దేవుడు మన హృదయ వాంఛలను తీరుస్తాడు. ప్రార్థనకు అనుసంధానమైన స్తుతి దేవుని మీద మనకున్న బలమైన విశ్వాసానికి సూచన. దేవుడు అడుగువాటి నెల్లను దయ చేయువాడు అని నమ్మువారు వెంటనే స్తుతి చెల్లిస్తారు. కాబట్టి అడిగిన వాటిని పొందకముందు ఒక స్తుతి', వాటిని పొందిన తరువాత 'మరొక స్తుతి' చెల్లించాలి.

## బాప్తిస్మము విలువను గ్రహింపలేనివారు!

సంఘాలు మారినప్పుడు, డబ్బులిచ్చే దొరలు మిషనరీలు మారినప్పుడు, యెరూషలేము యాత్రకు వెళ్లినప్పుడు, వివాహ సందర్భాల్లోను, డబ్బుల కోసము, ఇతరేతర అవసరాల కొరకో బాప్తిస్మాలు తీసుకున్నవారు ఎక్కువైపోతున్నారు. అన్నిసార్లు బాప్తిస్మం తీసుకొనుట లేఖన వ్యతిరేకం. అది దేవునిలో భ్రష్టత్వం. ఈ విషయాలు క్రైస్తవుల్లో చర్చలకు దారితీస్తున్నాయి. సత్యమేంటోనన్న వివరణ త్వరలో... చదవండి! చదివించండి!! భ్రష్టులతో శుభమని చెప్పకండి!!! - **బ్రదర్ వైకెయార్**

# దేవుని పేరట దగా!



బ్రదర్ పి.జోషి, (హైద్రాబాద్)

**దే**వుడు హెచ్చాలి, మానవుడు తగ్గాలి. యేసు ప్రభువు వారు దేవుడైయుండి శిష్యుల పాదాలు కడిగారు. ఈ విషయాలు మనకు తెలుసు కాని దేవుని వాక్యం మన అనుదిన జీవితంలోనికి తెచ్చుకోవలసి వచ్చినప్పుడు మనము కనబడని గర్వాన్ని చూపెడుతాము. పైకి భక్తి కలిగిన వారముగానే ఉంటాము. ముఖ్యంగా దేవుని పేరట ఎంతో దగా జరుగుతుంది. భక్తి ముసుగులో వేషధారణను చూస్తున్నాము. ఈనాడు అనేకములైన పరిచర్యల్లో మనుష్యుల దగ్గర డబ్బు ఎలా దండుకోవాలి అనేదే కనబడుతోంది. కొన్ని విషయాలు వింటూ ఉంటే హృదయం చాలా బాధపడుతుంది. చొక్కా ముట్టుకుంటె స్వస్థత ఎలా జరుగుతుంది? నాలాంటివాళ్ళు ఈ విషయాలు గూర్చి కొంచెం గట్టిగా చెప్పినా, వ్రాసినా అసూయతో వ్రాస్తున్నాడు అనుకుంటారు. నేను చివరి అంకంలో ఉన్నాను. నాకు ఒకరి గురించి అసూయపడవలసిన పనిలేదు. అసూయ శరీర ఆరోగ్యానికి కూడా మంచిది కాదు అని నాకు తెలుసు. కాని దేవుని వాక్యాన్ని వక్రీకరిస్తూ స్వలాభం కొరకు మనుష్యులను ప్రలోభపెడుతున్నారు అనేదే బాధ. నజరేయుడైన యేసుక్రీస్తు నామము మన దగ్గర ఉండగా మనకు ఇంకొకటి అక్కరలేదు. యేసుక్రీస్తు నామములో ఆయన మహిమ కొరకు మనకు అసాధ్యమైన కార్యాలు కూడ చేయవచ్చు.

జనులను విభ్రాంతి పర్చుచు మనుష్యుల దగ్గర గొప్ప కార్యాలు చేయాలని కొద్దిమంది ఆశపడుతున్నారు. అట్టివారు చేసే కార్యాలను బట్టి ఇతడే గొప్పవాడని కొద్దివారు మొదలుకొని గొప్పవారి మట్టుకు ఇది దేవుని యొక్క మహాశక్తి అని భ్రమిస్తూ వారిని వెంబడించటం ఈ దినాలలో చూస్తూ ఉన్నాము. దేవుని కార్యాలు గారడీ కార్యాలు కాదు. దేవుని కార్యము జరిగేచోట మనుష్యులు చెడుతనము మానుకొని మారు మనస్సు పొంది ప్రభువును వెంబడిస్తారు. మనుష్యులను కాదు వెంబడించేది. మన సంఘానికి వచ్చే సంఖ్యనుబట్టి మనము ఎన్నడూ అతిశయించకూడదు. ఎంతమంది మన సంఘానికి వచ్చినా వారికి సరియైన దేవుని వాక్యాన్ని బోధించి వారిని ప్రభువు దగ్గరకు నడిపించుటయే మన కర్తవ్యం. **(యేసు అనుచరులు పుస్తకంలో బ్రదర్ పి.జోషి (హైద్రాబాద్) రాసిన సంపాదకీయంలో కొంత భాగాన్ని పాఠకులకు ఇలా అందించాం**

**- ఎడిటర్)**

# క్రీస్తు నామము

**కొ**త్త నిబంధన చదువునపుడు అందు క్రీస్తునామము అనేక మారులు చెప్పబడియుండుట వలన మనం ఆశ్చర్యపడవచ్చు. పేరు ప్రాముఖ్యం కాదని, దానిలో యేమియు లేదని కొందరు వాదింతురు. కొన్ని నామముల యెడల యిది సత్యమే కావచ్చుగాని ప్రభువు నామమట్టిది కాదు. ఈ విషయంలో మనం క్రింది సంగతులను గమనించుదాం.



**బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల**
చర్చ్ ఆఫ్ క్రైస్ట్
చీపురుపల్లి, విజయనగరం.

1.దేవుని ప్రజలొక క్రొత్త నామమును బట్టి పలువబడుదురని యెషయా 62:2లో మనం చూడగలం. క్రొత్త నిబంధనలో సంఘము క్రీస్తు నామము ధరించవలెనని (రోమా 16:16 & 1 కొరింథీ 12:13), వ్యక్తి గత సభ్యులు క్రైస్తవులుగ పిలువబడవలెననియు (అపో.కా. 11:26) కనుగొనగలం.

2. కుటుంబ నామం : ఎఫెసీ 3:14-19లో పౌలు యిట్లు పలికెను - " ఈ హేతువు చేత పరలోకము నందును, భూమి మీదను ఉన్న ప్రతికుటుంబము ఏ తండ్రిని బట్టి కుటుంబమని పిలువబడుచున్నదో ఆ తండ్రి యెదుట నేను మోకాళ్ళూని... ప్రార్థించుచున్నాను."

3. సంఘం క్రీస్తు యొక్క పెండ్లికుమార్తెయని చెప్పబడినది. పెండ్లి కుమార్తె ఆయనపేరును ధరించును (ప్రకటన 21:9, 22:17). క్రీస్తుకు ఒకే ఒక్క పెండ్లి కుమార్తె యున్నది. ఆయన తిరిగి వచ్చినప్పుడు ఆయన నామమును ధరించిన దాని కొరకు వచ్చును (ఎఫెసీ 5:27)

4. ఆయన నామం ప్రతినామమునకు పై నామం. "అందుచేతను పరలోకమందున్న వారిలోగాని, భూమి మీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలో గాని, భూమి మీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలోగాని, ప్రతివాని మోకాలు యేసు నామమున వంగునట్లును ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువనరి ఒప్పుకొనునట్లును దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతినామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను" (ఫిలిప్పీ 2:9-11)

5.క్రీస్తునామంలో నమ్మకముంచవలె. "దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలుసుకొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను" (1యోహాను 5:13).

6.క్రీస్తు నామమును ఒప్పుకొనవలె. "ప్రభువు నామమును ఒప్పుకొనుప్రతివాడు దుర్నీతినుండి తొలగిపోవలెను" (2తిమెతి 2:19)

7. మారుమనస్సు పొంది క్రీస్తునామమున బాప్తిస్మము పొందవలె. "మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరమును పొందు దురు" (అపో.కా. 2:38)

8. ప్రభువు నామమున ఆరాధనకు కూడుకొనవలె. "ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడియుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని" క్రీస్తు చెప్పెను. (మత్తయి 18:20).

9.సమస్తమును ఆయన నామమున చేయవలె. "మరియు మాటచేతగాని, క్రియ చేతగాని మీరేమి చేసినను ప్రభువైన యేసుద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, సమస్తమును ఆయన పేరట చేయుడి (కొలస్స 3:17)

10. నీతిమంతులు ఆయన నామమును బట్టి హింసింపబడుదురు. "మీరు నా నామము నిమిత్తము అందరిచేత ద్వేషింపబడుదురు. అంతము వరకును సహించినవాడు రక్షింపబడును" (మత్తయి 10:22).

11. క్రీస్తు నామమున ప్రార్థన చేయవలె. " మీరు నా నామమున దేనినడుగుదురో తండ్రి కుమారుని యందు యహిమ పరచుటకై దానిని చేయును" (యోహాను 14:13).

12.క్రీస్తు నామంను దూషించరాదు. "మీకు పెట్టబడిన శ్రేష్టమైన నామమును దూషించువారు వీరేగదా?" (యాకోబు 2:7).

13. పాపక్షమాపణ క్రీస్తు నామమున దొరకును. "చిన్నపిల్లలారా, ఆయన నామమును బట్టి మీ పాపములు క్షమించబడినవి గనుక మీకు వ్రాయుచున్నాను (1 యోహాను 2:1).

14. ఆయన నామమున కృషిచేయవలె. " నీవు సహనము కలిగి నా నామము నిమిత్తము భారము భరించి అలయలేదనియు నేనెరుగుదును" (ప్రకటన 2:3)

15. క్రీస్తు నామం ద్వారా నిత్యజీవం కలుగును. "యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును యివి వ్రాయబడెను" (యోహాను 20:13).

కావున క్రీస్తు నామము ఎంత ప్రాముఖ్యమైనదో గ్రహించగలము. ఇది నిజము గనుక మనము వ్యక్తిగతంగాను సంఘపరంగాను క్రీస్తు నామమును ధరించుట అలత్యవసరము. క్రీస్తు సంఘసభ్యులనగా క్రైస్తవులనియే తెలియును గదా!

# సేవే ప్రథమం

**ప్ర**తియేటా జనవరి 1న నూతన వత్సరాన్ని అత్యధికులు జరుపుకుంటారు. కొన్ని సాంప్రదాయాల్లో వేరే తేదీల్లో జరుపుకున్ననూ ప్రపంచమంతా జనవరి 1న మాత్రమే నూతన వత్సరంగా పరిగణిస్తారు. హంగులూ, ఆర్భాటాలతో వేడుకలు చేసుకుంటారు. కొంతమంది అదే రోజున సేవాకార్యక్రమాలు చేస్తుంటారు. ఇది లోకాన మంచిదే కావొచ్చు. గాని అలా చేసేవారు మరలా చేసేందుకు సంవత్సరమంతా ఎదురుచూచుట ఒకింత బాధాకరం. వారు కేవలం ఆ రోజుకే ప్రాముఖ్యతనిస్తున్నారని అర్థమౌతుంది. ఒకవేళ సేవకే ప్రాముఖ్యతనిస్తే రోజులను పరిగణనలోకి తీసుకోరు. వీలున్నప్పుడల్లా సేవచేస్తారు. ఇదే మంచిది. అందుకు విరుద్ధంగా పుట్టినరోజులు, పండుగదినాలు మరెన్నో దినాల పేరట సేవలు చేసేవారూ ఉన్నారు. వీరిని చూచి మరికొందరు ఇదే సేవనుకొని భ్రమలో పడిపోతూ అట్టివారిని అనుసరిస్తూ దినములను ఆచరించేవారిగా మారిపోతున్నారు. క్రీస్తును కలిగియున్న అనేక క్రైస్తవులు కూడా వారిని అనుసరిస్తున్నారు. ఇది ఎంతమాత్రం హర్షించతగ్గదికాదు. ఇలా రోజులకు ప్రాముఖ్యతనిచ్చేవారు ఆ రోజుకోసం ఎదురుచూసన్నా దేవునిని కూడా ఎదురుచూచేట్లు చేస్తున్నారు. మనం చేసే సేవల నిమిత్తం దేవుడు ఆనందించాలే గాని మరలా ఎప్పుడు చేస్తారా అని ఎదురుచూసే పరిస్థితి దేవునికి రాకూడదని ఎరగాలి. యేసుక్రీస్తు, అపోస్తలులు, ప్రవక్తలు ఇలా బైబిల్లో దేవునికోసం బ్రతికిన వారందరూ దేవున్ని ఆనందింపజేసారేగాని ఎదురుచూసేటట్లు ప్రవర్తించలేదు. ఇలా సేవలు చేసినవారు ధనికులనుకుంటే పొరపాటే! అత్యధికశాతంవారు ధనికులు కాదనే బైబిల్ చెబుతుంది. మరినేడు సేవచేస్తున్నామన్నవారిలో అత్యధికులు ధనికులే. ఆ ధనం కూడా అనేకులకు క్రీస్తును బట్టి ఇతరులిచ్చిందే.



ఏమీలేని వారే నాడు ఎంతో గొప్పసేవచేస్తే, నేడు అన్నీ ఉన్న వీరు ఇంకెంత సేవ చేయాలో ఆలోచించండి. దేవుని సంతోషింపజేసే సేవ చేయువారందరూ ఈ లోకాన ఘనత పొందుతూ సంఖనంతోషానందాలను అనుభవిస్తూ అనేకులకు సంభ్రమాశ్చర్యాలను కల్గిస్తారు. అట్టి స్థితి మనకు దేవుడు ఇస్తారు.

**- వై.ఎల్. రవిరాజు**

## Raj 'n' Raj's Charitable Trust

**Regd. No. : 297/2016**



## రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్

**రి.నెం.: 297/2016**

**మా**కున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్థిల్లుతూనే ఉంది. అలా వర్థిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. **యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..**

**మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే...**

**- బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ,** తెలుగు రాష్ట్రాలు.

16-30 ఏప్రిల్ 2017

క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# అసహనము

'ఓర్పు' అనేది ఆత్మ ఫలములలో ఒకటి. ప్రతి విశ్వాసి 'ఓర్పు' అనే సుగుణము కలిగి యుండాలి. దీర్ఘ శాంతము, సహనము ఓర్పునకు పర్యాయ పదములు. నీవు పరిశుద్ధాత్మతో నింప బడినప్పుడు 'ఓర్పు' అనే ఆత్మఫలమును పొందుతావు. జీవిత ములోని శ్రమలు ఎదుర్కొనడానికి ఓర్పు కావాలంటే సిలువలో వ్రేలాడుతున్న యేసయ్యను తలంచుకోవాలి. సిలువలో వ్రేలాడుతూ కూడ పాపాత్ములు తనకు వ్యతిరేకముగా చేసిన తిరుగుబాటు అంతటిని ఓర్చుకొనిన ఆయనను తలంచుకోవాలి.

**'మీరు అలసట పడకయు మీ ప్రాణములు విసుకకయు ఉండునట్లు, పాపాత్ములు తనకు వ్యతిరేకముగ చేసిన తిరస్కారమంతయు ఓర్చుకొనిన ఆయనను తలంచుకొనుడి.'** – హెబ్రీ 12:3

క్రీ.పూ. దాదాపు 700 సంవత్సరాల క్రితమే యెషయా ప్రవక్త ఆయన సిలువ మరణమును గూర్చి ప్రవచించాడు.

**'మనమందరము గొఱ్ఱెలవలె త్రోవ తప్పిపోతిమి మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను యెహోవా మన యందరి దోషమును అతనిమీద మోపెను. అతడు దౌర్జన్యము నొందెను బాధింపబడినను అతడు నోరు తెరవలేదు వధకు తేబడు గొఱ్ఱెపిల్లయు బొచ్చు కత్తిరించువాని యెదుట గొఱ్ఱెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరువలేదు. అన్యాయపు తీర్పునొందినవాడై అతడు కొనిపోబడెను.'** – యెషయా 53:6–8

ప్రభువును నిందించారు, హింసించారు, అన్యాయపు తీర్పు తీర్చారు, పిడిగుద్దులు గుద్దారు. ముఖము మీద ఉమ్మివేశారు. ఆకాశమునకు భూమికి మధ్యలో మండుటెండలో సిలువలో వ్రేలాడుతున్నాడు. తలపై ముళ్ల కిరీటము, దేహమంతా రక్తసిక్తమైయుంది. కాళ్లు చేతులలో మేకులు దిగగొట్టారు. సిలువలో చిత్రహింసలు అనుభవిస్తూ కూడ దూషించువారిని బదులు దూషింపలేదు. బాధింపబడినను నోరు తెరువలేదు. యేసు ప్రభువు సిలువలో చూపిన ఆ దీర్ఘశాంతమును నీవు కలిగియుండాలి. శ్రమపడుతూ కూడ తన సమాధానము కోల్పోలేదు. నీ జీవితములో ఇట్టి సహనము కలిగియుండాలి. ఆ ప్రభువునే మాదిరిగా ఉంచుకొని ముందుకు సాగాలి.

**'ఓర్పు గొప్ప ద్రోహకార్యములు జరుగకుండ చేయును.'** – ప్రసంగి 10:4

**'మీరు మీ ఓర్పుచేత మీ ప్రాణములను దక్కించుకొందురు.'** – లూకా 21:19

కుటుంబములో సమస్యలు ఎదురయినప్పుడు వాటిని ఎదుర్కొనే శక్తిలేక శ్రమలు సహించే ఓర్పులేక చాలామంది ఆత్మహత్యలు చేసికుంటారు. ఓర్పు లేనందుకే లోకములో ద్రోహకార్యములు జరుగుతున్నాయి. దుర్మార్గుడైన భర్తను ఓర్చుకొనే శక్తి భార్యకుండదు;

గయ్యాళియైన భార్యను ఓర్చుకొనే శక్తి భర్తకు ఉండదు. కలిసియుండలేక విడిపోతారు. కుటుంబములు విచ్ఛిన్నమవకుండ పాడవకుండ ఉండాలంటే ఓర్పు ఎంతో అవసరము. దైవ భయముతో ప్రార్థనతో ఓర్పుతో నేర్పుతో కుటుంబమును ముందుకు నడిపించాలి. అట్టి కుటుంబములు దేవుని దీవెనలు పొందుతాయి. దేవుని దివ్యమైన సమాధానము ఆయన సన్నిధిని కుటుంబములో ఉంటుంది.

**'నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానావిధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి. మీరు సంపూర్ణులును, అనూనాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి.'** – యాకోబు 1:2,3.

శ్రమలు, శోధనలు సహించడము ద్వారా ఓర్పు అనే గొప్ప ఆత్మఫలమును పొందుతావు. కావున మీరు శోధనలో పడునప్పుడు అది మీ విశ్వాసమును పరీక్షిస్తుందని గ్రహించి అది మహానందమని యెంచుకోవాలని యాకోబు భక్తుడు సెలవిస్తున్నాడు. మీరు సంపూర్ణులు ఏ విషయములో కొదువలేని వారుగా ఉంటునట్లు ఓర్పు తన క్రియను కొనసాగిస్తుంది. యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (యు.పి.ఎఫ్) సంఘము ఆరంభించి 21 సంవత్సరాలు పూర్తి అయిందంటే, సంఘము ఇంతగా అభివృద్ధి పొందిందంటే ఏదో పుట్టగొడుగులా అప్పటికి అప్పుడు పుట్టుకొచ్చింది కాదు. దీని వెనుక ఎంతో ఓర్పు సహనము ఉంది. ఎన్నో నిందలు, అవమానములు, వ్యతిరేకత అనుభవించాను. శారీరకముగా, మానసికముగా వేదనపడ్డాను. శ్రమపడినందుకే ఈ రోజు ఇంత గొప్ప ఆత్మలపంటను చూడగలుగుతున్నాము.



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైదరాబాద్)

కార్యసాధనకు ఓర్పు ఎంతో అవసరము. కోడిగ్రుడ్డు 21 రోజులు ఓర్చుకుంటే పిల్ల అవుతుంది. ఓర్చుకుంటే ఒరుగల్లు పట్టణము నీదవుతుందని అంటారు. శోధనలు శ్రమలు ఎదురైనప్పుడు భయపడి పారిపోవడము సరి కాదు. మీ ప్రాణము అలసట పడకయు విసుకకయు ఉండునట్లు ప్రభువును తలంచుకోవాలి. ప్రభువు ఆనాడు సిలువలో తన ఓర్పును కోల్పోతే ఈనాడు మనకు రక్షణ ఉండేది కాదు. ఆయన బాధింపబడినను నోరు తెరువలేదు. కొందరు స్త్రీలకు ఓర్పులేక చిన్న చిన్న గొడవలకే కుటుంబము విడచి పుట్టింటికి వెళ్లిపోతారు. కాని అక్కడ నీకు అవమానమే ఎదురవుతుంది. నీ కుటుంబము ఆశీర్వదింపబడాలంటే నిన్ను నీవు తగ్గించుకొని ఓర్పు కలిగియుండాలి. శ్రమలు సహిస్తు విశ్వాసముతో ప్రార్థించినప్పుడు దేవుడు తప్పక నిన్ను కనికరించి నీ కుటుంబమును ఆశీర్వదిస్తాడు. శ్రమలో నీకు తోడైయుండి ఆ శ్రమలో నుండి విడిపిస్తాడు. అందుకే శ్రమలయందు ఆనందించడము నేర్చుకోవాలి.

**'అంతే కాదు; శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమలయందు అతిశయపడుదము.'** – రోమా 5:3,4.

కొందరికి ఓర్పులేక తొందరగా కోపగిస్తారు. కాని పరిశుద్ధ గ్రంథములో **'ప్రతి మనుష్యుడు వినుటకు వేగిరపడువాడును, మాటలాడుటకు నిదానించువాడును, కోపించుటకు నిదానించువాడునై యుండవలెను.'** (యాకోబు 1:19) అని ఉంది.

కొందరికి ఎప్పుడు చూసినా హడావుడి తొందరపాటే, వివేచింపక మాట్లాడేస్తారు. మనము విశ్వాసులుగా ప్రతి విషయము ఓపికగా వినాలి. నిదానముగా ఆలోచించి మాట్లాడాలి. నిదానమే ప్రధానము అని పెద్దలంటారు. దహదారులపై కూడ 'నిదానమే ప్రధానము' అనే బోర్డులు కన్పిస్తాయి. మనము మనకు ముందున్న ప్రవక్తలను, వారి శ్రమనుభవమును, వారు చూపిన ఓపికను మాదిరిగా పెట్టుకోవాలి.

**'సహోదరులారా, ప్రభువు రాకడవరకు ఓపిక కలిగియుండుడి; చూడుడి; వ్యవసాయకుడు తొలకరి వర్షమును కడవరి వర్షమును సమకూడు వరకు విలువైన భూఫలము నిమిత్తము ఓపికతో కాచుకొనుచు దాని కొరకు కనిపెట్టును గదా. ప్రభువు రాక సమీపించుచున్నది గనుక మీరును ఓపిక కలిగియుండుడి, మీ హృదయములను స్థిరపరచుకొనుడి. సహోదరులారా, మీరు తీర్పు పొందకుండు నిమిత్తము ఒకనిమీదనొకడు సణగకుడి; ఇదిగో న్యాయాధిపతి వాకిట నిలిచియున్నాడు. నా సహోదరులారా, ప్రభువు నామమున బోధించిన ప్రవక్తలను, శ్రమానుభవమునకును ఓపికకును మాదిరిగా పెట్టుకొనుడి. సహించినవారిని ధన్యులనుకొనుచున్నాము గదా? మీరు యోబు యొక్క సహనమును గూర్చి వింటిరి. ఆయన ఎంతో జాలియు కనికరమును గలవాడని మీరు తెలిసికొనియున్నారు.'** – యాకోబు 5:7–11

వ్యవసాయకుడు విత్తనము వేసి పంటకొరకు ఓపికతో ఎదురుచూస్తాడు. ఆలాగుననే విశ్వాసి దేవుని కార్యముల నెరవేర్పుకొరకు, ప్రార్థనకు జవాబు పొందడానికి ఓపికతో కనిపెట్టాలి. యోబు అన్ని శ్రమలనుభవించినా తన సహనమును విశ్వాసమును కోల్పోలేదు. ఎప్పుడూ దేవుని దూషించలేదు. దేవుని గూర్చి యుక్తమైన మాటలు మాట్లాడాడు. దేవుడు యోబును రెండంతలుగా ఆశీర్వదించాడు. కోల్పోయిన ప్రతిది రెండంతలుగా పొందాడు.

శ్రమలు సహించడము ద్వారా లభించే ఆశీర్వాదములలో ఒకటి ఓర్పు. ఒక యౌవనస్థుడు పాస్టర్‌గారి దగ్గరకు వెళ్లి ఓర్పు పొందునట్లు నా కొరకు ప్రార్థించమన్నాడట. అయితే ఆ పాస్టర్‌గారు అతనికి శ్రమలు దయచేయుమని ప్రార్థించాడు. నేను ఓర్పు కొరకు ప్రార్థించమంటే మీరు శ్రమలు కలుగాలని ప్రార్థించారెందుకు? అని ఆ యౌవనస్థుడు అడిగాడు. అప్పుడు పాస్టర్‌గారు – శ్రమలు సహించినప్పుడే ఓర్పును పొందుతావు. అని చెప్పాడు.

**'యెహోవాకొరకు నేను సహనముతో కనిపెట్టుకొంటిని ఆయన నాకు చెవియొగ్గి నా మొఱ్ఱ ఆలకించెను.** – కీర్తన 40:1

దీర్ఘకాలముగా ఏదైనా అంశము కొరకు ప్రార్థిస్తున్నావా? ప్రార్థనాఫలము కొరకు ఎదురు చూస్తున్నావా? కొన్ని ప్రార్థనలకు వెంటనే జవాబు రాదు. ఆయనను సహనముతో కనిపెట్టాలి. ధైర్యమును విశ్వాసమును విడిచిపెట్టకు; తప్పకుండ ఒకరోజు నా ప్రార్థనకు జవాబు పొందుతాననే దృఢమైన విశ్వాసం దేవునియందు కలిగుండాలి. నీ ప్రతి ప్రార్థన ఆయన సన్నిధికి చేరుతుంది. ఆలస్యము అలక్ష్యము కాదు.

మలేషియాలో బొంగు (వెదురు) సాగు చేసే రైతులు భూమిని చదును చేసి విత్తనములు చల్లి నీరు కట్టి ఎరువుచేసి పంటకొరకు ఓపికతో ఎదురుచూస్తుంటారు. మొదటి సంవత్సరము ఏ ఫలము కనబడదు. అలాగే రెండవ సంవత్సరము, మూడవ సంవత్సరము, నాల్గవ సంవత్సరము ఎదురుచూస్తూనే ఉంటారు. శ్రమపడుతుంటారు గాని ఫలితము కనబడదు. ఐదవ సంవత్సరములో ఆ బొంగు కర్రలు 90 అడుగుల ఎత్తుకు పెరిగిపోతాయి. నాలుగు సంవత్సరాలు ఓపికతో కనిపెట్టి వారు పడిన ప్రయాసమునకు తగిన ఫలమును 5వ సంవత్సరంలో చూస్తారు. ఓర్పుతో కనిపెట్టి గొప్ప లాభము పొందుతారు.

**'కాబట్టి మీ ధైర్యమును విడిచిపెట్టకుడి; దానికి ప్రతిఫలముగా గొప్ప బహుమానము కలుగును. మీరు దేవుని చిత్తమును నెరవేర్చినవారై, వాగ్దానముపొందు నిమిత్తము మీకు ఓరిమి అవసరమై యున్నది.'** – హెబ్రీ10:34,36

**'నిరీక్షణగలవారై సంతోషించుచు, శ్రమయందు ఓర్పుగలవారై, ప్రార్థనయందు పట్టుదల కలిగియుండుడి.'** – రోమా 12:12

దేవుని చిత్తము నెరవేర్చాలన్నా, దేవుని వాగ్దానములు పొందాలన్నా ఓర్పు ఎంతో అవసరము. ఓర్పుచేతనే వాగ్దాన ఫలము పొందుతావు. అబ్రహాము 25 సంవత్సరాలు కనిపెట్టిన తరువాత వాగ్దాన పుత్రుడైన ఇస్సాకును పొందాడు. అనేకులు ఉత్సాహముగా ప్రభువును వెంబడిస్తారు. శ్రమలు రాగానే వెనుకడుగు వేస్తారు. అట్టివారి వలన దేవుడు సంతోషించడు. ప్రభువునందు మీ ప్రయాసము ఏనాడు వ్యర్థము కాదని యెరిగి ఆసక్తితో ఆత్మయందు తీవ్రత కలిగి ప్రభువును సేవించాలి. శ్రమలయందు ఓర్పుగలవారై ప్రార్థనలో పట్టుదల కలిగియుండాలి. నీ శ్రమకు తగిన ఫలము చూస్తాననే నిశ్చయతతో ముందుకు సాగాలి. ఇతరులకు మేలు చేయాలన్నా, కీడు చేసిన వారిని ప్రేమించాలన్నా సహనం చాలా అవసరము. విసుగక మేలు చేస్తే తగిన కాలమందు పంటకోస్తాము.

ప్రతిభారమును సులువుగా చిక్కులు పెట్టు ప్రతి పాపము విడిచిపెట్టి విశ్వాసమునకు కర్తయైన యేసువైపు చూస్తూ మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తాలని పౌలు భక్తుడంటున్నాడు.


**'ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘమువలె మనలను ఆవరించియున్నందున మనము కూడ ప్రతి భారమును, సులువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన తనయెదుట ఉంచబడిన ఆనందముకొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నాడు.'** – హెబ్రీ 12:1,2

యేసుక్రీస్తు విశ్వాసము, నిరీక్షణ, ఓర్పు, ఆదరణ, ప్రేమ, సమాధానములకు కర్త. కావున ఆయనలో నీకు విస్తారమైన నిరీక్షణ ఉంది. నీవు ఇతరుల మారుమనస్సు, రక్షణ కొరకు ప్రార్థించినప్పుడు నీ నిరీక్షణను కోల్పోవద్దు. ప్రార్థనయందు పట్టుదల కలిగి; నిరీక్షణయందు సంతోషించాలి. విశ్వాసి పరిశుద్ధాత్మ శక్తిచేత నింపబడినప్పుడే ఓర్పు దీర్ఘశాంతము, సంతోషము, ప్రేమ, సమాధానము వంటి ఆత్మఫలములను ఉద్భవిస్తాయి.

**'కాగా మీరు పరిశుద్ధాత్మ శక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారగుటకు నిరీక్షణకర్తయగు దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందముతోను, సమాధానముతోను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగినవారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడుచుకొన వలెనని, ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలు కొనుచున్నాను.'** – ఎఫెసీ 4:1–3

విశ్వాస జీవితమును కాపాడుకోవాలన్నా, నీ పిలుపును ఏర్పాటును కాపాడుకోవాలన్నా సంఘము కుటుంబము కట్టబడాలన్నా దేవుని కొరకు ఘనమైన కార్యములు చేయాలన్నా ఓర్పు ఎంతో అవసరము. పరిశుద్ధాత్ముద్వారా నీలో ఉద్భవించే ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము అనే ఆత్మ ఫలములను కలిగియుండి ఐక్యతను కాపాడుకుంటూ సాత్వికముతోను సంపూర్ణ వినయముతోను నడుచుకోవాలని మిమ్మును బతిమాలుతున్నాను అని పౌలు భక్తుడు అంటున్నాడు. ఎందుకంటే ఓర్పు, ప్రేమ, ఐక్యత లేకుంటే సంఘమైనా, కుటుంబమైనా చీలిపోతుంది. ఒకరిని ఒకరు ప్రేమిస్తూ సహిస్తూ ముందుకు సాగాలి. దేవుడప్పగించిన బాధ్యతలు నమ్మకముగా నిర్వహించాలి. ఎదురుశక్తులు, పోరాటములు, నిందలు, అవమానములు తప్పక ఉంటాయి గాని ఓర్పుతో సహిస్తూ యేసువైపు చూస్తూ ముందుకు సాగినప్పుడు దేవుడు అన్నిటిలో నీకు అత్యధికమైన విజయం అనుగ్రహిస్తాడు. దేవునికి స్తోత్రం! హల్లెలూయా!!

**ప్రార్థన** : కృప గల దేవా, అవమానము నిర్లక్ష్యపెట్టి సిలువను సహించి నిన్ను మాదిరిగా పెట్టుకొని మా విశ్వాసయాత్రలో ఓర్పుతో ముందుకు సాగే కృపనివ్వండి. శ్రమ ఓర్పును కలుగజేస్తుంది. గనుక శ్రమలయందు ఆనందించుట నేర్పించుమని, ఓర్పుతో నీవు మాకిచ్చిన బాధ్యతలు నమ్మకముగా చేయడానికి సహాయము చేయుమని యేసునామములో అడుగుతున్నాము తండ్రీ – ఆమేన్.



రెవ.ఎం.పి. సొలోమోన్ రాజు
విశాఖపట్నం

## భయభక్తులు.. పశ్చాత్తాపం కలిగించే బోధలకు కరవొచ్చింది!


నేడెక్కువగా.. సొంత డబ్బాలు.. కామెడీ కథలు.. నిర్వీర్యపరచే కథ నాలు.. పనికి మాలిన ఉపమానాలతో కూడిన బోధల్నే వినాల్సి వస్తుంది. టివిల్లోనూ చూడాల్సివస్తుంది. అందువల్ల అత్యధిక శాతం విశ్వాసుల్లో దేవునియందు భయభక్తులు సన్నగిల్లుతు న్నాయి. పశ్చాత్తాపానికి తావే లేకుండాపోతుంది. దానివల్ల సంఘం అనేకానేక ఇబ్బందు లకు గురికావాల్సివస్తోంది.

విశ్వాసుల్లో దేవునియెడల భయం, తద్వారా భక్తిగల జీవనం కనబడాలంటే వారిలో ముందుగా కలగాల్సింది పశ్చాత్తాపం. అదేలేనినాడు దేవునికి విశ్వాసికి సంబంధం ఉండేందుకు ఆస్కారముండదు. దేవునితో విశ్వాసుల జీవితం మమేకమవాలంటే బోధలు దేవునియెడల భయభక్తులు పుట్టించాలి. అపుడే పశ్చాత్తాపం కలుగుతుంది. పశ్చా త్తాపం ప్రతి సమస్యను పరిష్కరిస్తుంది. అందుకు కారణం.. కేవలం యేసుక్రీస్తు కృపే, ఆ కృపే మనల్ని దేవునితో అను సంధానం చేస్తుంది. అంతేగాని, పిచ్చికేకలు, కామెడీ కథలు, సోత్కర్షలు, చిత్ర విచిత్ర విన్యాసాలు, పనికిమాలిన ఉపమానాలు దేవునితో మనల్ని మమేకపరచలేవు. యేసు, ఆయన శిష్యులు దేవునితో మమేకమై సేవలు చేసారు. అందుకే వారికంత మహిమ. వారి బోధ, జీవనవిధానం వేలాదిమందికి భయంతో కూడిన భక్తి కలిగించేది. పశ్చాత్తాపం కలిగి బాప్తిస్మాన్ని పొందేవారు. అందుకు సాక్ష్యం - బైబిల్లో వారి కార్యాలను గురించి రాయబడిన అక్షరాలే! నేడైనా మరేనాడైనా మనందరికి అలాంటి బోధలే కావాలి. విశ్వాసులూ అందుకు అలవాటు పడాలి. లేకుంటే కామెడీ కథలతో కూడిన బోధలు, మాయలు చేస్తూ ఆస్తులు సంపాదించుకునే బోధలు బోధించే బోధకులు మరెక్కువై పోతారు.. కోట్లాది రూపాయల ఆస్తులతో విలాసాలు వెలగ బెడుతూ, అదంతా దేవుని దీవెనే అన్న భ్రమను విశ్వాసులకు కలిగిస్తూనే ఉంటారు. ఇప్పటికే ఎందరో అలా కనబడు తున్నారు. ఇంకా అలాంటివారే కావాలో లేక పశ్చాత్తాపం కలిగించి, ప్రభువుతో మమేకమై, ఈ లోకాన జీవింప జేసేట్లున్న బోధలు కావాలో విశ్వాసులే తేల్చుకోవాలన్న రోజుల్లోనే మనమిప్పుడున్నాం.. ఏమంటారు? ఆలోచించాలి!

## పాఠకులకో సదవకాశం.. మీరే రచయితలు!

దేవుని గురించి వ్రాయాలనుందా? అయితే బైబిలుపై మీకొచ్చే తలంపులేవైనా మాకు తెలపండి. వాటిని లేఖనానుకూల శీర్షికగా మలచి 'క్రైస్తవనాడు' ప్రచురిస్తుంది. తద్వారా మీకొచ్చే దైవికతలంపులు అనేకులకు ఆదరణకర రచనలుగా మార్పుచెందుతాయి. అనేకులను ఆశీర్వాద పాత్రులనుగా మారుస్తాయి. తద్వారా మనకు ఆశీర్వాదాలు వస్తాయి. ఆ రచన మీ రచనగా మీ ఫోటోతోనే ప్రచురిస్తాం. పాఠకుల్లో రచనాశక్తి పెంపొందింపజేయాలన్నదే 'క్రైస్తవనాడు' కోరిక. తలంపు మీరు వ్రాసి పంపండి.. దాన్ని విస్తరించి ఉచితంగా ప్రచురిస్తాం. ప్రోత్సాహకానుక పంపుతాం.

MARANATHA THEOLOGICAL SEMINARY
(Formerly known as 'Maranatha Veda Patasala' - Hyderabad)
(A Ministry of Maranatha Visvasa Samajam)
మరనాత థియొలాజికల్ సెమినరి
హైదరాబాదు - HYDERABAD




Dr. Nireekshana Kancharla
Director - Maranatha Theological Seminary

Rev. G. Moses Choudary
Founder & President - Maranatha Visvasa Samajam

Courses - Accredited by ATA

| Course | Eligibility | Duration |
|---|---|---|
| Dip.Th | 10th Pass | 2 Years |
| B.Th | Inter Pass | 3 Years |

Education in both English & Telugu Medium
ఇంగ్లీషు & తెలుగులో బోధింపబడును

| | | |
|---|---|---|
| M.Div Distance | B.Th/Any Recog. Degree | 3 Years |

(Accredited by CFNABS - USA)


MTS Students 2016 - 2017


MTS Faculty


MTS Library

- Admissions are in Progress
- అడ్మిషన్లు జరుగుచున్నవి వెంటనే సంప్రదించండి
- ఆసక్తి గల యువతి యువకులు అప్లికేషన్ నిమిత్తం రూ. 100/- పంపి పొందగలరు

Director / Dean
Maranatha Theological Seminary
12-7-133/81/21, Raghavendra Nagar
Kukatpally, Hyderabad - 500072
Ph: 90113 33464, 98497 46464
Email: mtshyd2016@gmail.com

VOCATIONAL COURSES FOR WOMEN
స్త్రీలకు ప్రత్యేక వృత్తి విద్యా కోర్సులు

Painting Embroidery Computer Tailoring

ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు
ప్రతి నెల రెండవ గురు, శుక్ర, శనివారములలో
ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ల వరకు
ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు
సా॥ 5 గం॥ల నుండి రా॥ 8:30 ని॥ల వరకు
స్థలము: యు.పి.ఎఫ్. రాంనగర్ ఆలయములో జరుగును

సంపూర్ణ రాత్రి ప్రార్థన
ప్రతి నెల ఆఖరి బుధవారము
రాత్రి 9.00 గం॥ల నుండి ఉ॥ 5.00 గం॥ల వరకు
స్థలము: సెంటినరి బాప్టిస్ట్ చర్చ్, సికింద్రాబాద్.

జీవపుమాటలు
టి.వి.కార్యక్రమము



ఆరాధన ఛానెల్ లో
ప్రతి రోజు ఉ॥ 2.00 గం॥లకు
కల్వరి ఛానెల్ లో
ప్రతి రోజు ఉ॥ 5.30 ని॥లకు మరియు ఉ॥ 10.00 గం॥లకు
రక్షణ ఛానెల్ లో
ప్రతి రోజు ఉ॥ 6.00 గం॥లకు
శుభవార్త ఛానెల్ లో
ప్రతి శుక్రవారము మ॥ 2.30 ని॥లకు
మెట్రో ఛానెల్ లో
ప్రతి రోజు రాత్రి 8.00 గం॥లకు మరియు
ప్రతి సోమవారము ఉ॥ 7.00 గం॥లకు
గాస్పెల్ ఛానెల్ లో
ప్రతి రోజు ఉ॥ 10.30 ని॥లకు మరియు రాత్రి 7.00 గం॥లకు
ప్రేమ సాక్షి ఛానెల్ లో
ప్రతి రోజు రాత్రి 8.00 గం॥లకు

ప్రార్థన పూర్వకముగా అనుదిన వాగ్దానములతో సిద్ధపరచిన ఆకర్షణీయమైన తెలుగు మరియు ఇంగ్లీషు క్యాలెండరు యు.పి.ఎఫ్. ఆఫీస్‌లో లభ్యమగును. ప్రతి క్యాలెండరు వెల రూ.50/- మాత్రమే

యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
1-9-52/E/3, ఈ-సేవకు ఎదురుగా ఉన్న
గౌతమ్ హైస్కూల్ వీధి, మూడవ కుడి మలుపు, రాంనగర్,
హైదరాబాద్-20. ఫోన్: 040-27624030, 27624031

యు.పి.ఎఫ్. సేవా కార్యక్రమాలు

ఆదివారము : ప్రభాత ఆరాధన
ఉ॥6.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు
: సండే స్కూల్
ఉ॥7.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు
స్థలము: యు.పి.ఎఫ్. రాంనగర్ ఆలయములో
: సాయంకాలపు ఆరాధనలు
"ఇంగ్లీష్ ఆరాధన"
సా॥4.00 గం॥ల నుండి 6.00 గం॥ల వరకు &
"తెలుగు ఆరాధన"
సా॥6.00 గం॥ల నుండి 8.30 ని॥ల వరకు
స్థలము: ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్.

సోమవారము : "మదర్స్ ఫెలోషిప్" మరియు
"మెన్స్ ఫెలోషిప్"
సా॥6.00 గం॥ల నుండి రా॥8.30 ని॥ల వరకు
మంగళవారము : "దేవుని నామములు"
ఉ॥10.00 గం॥ల నుండి మ॥1.00 గం॥ వరకు
"బైబిల్ కాలేజి తరగతులు"
సా॥6.00 గం॥ల నుండి రా॥9.00 గం॥ల వరకు
బుధవారము : "బైబిల్ కాలేజి తరగతులు"
సా॥6.00 గం॥ల నుండి రా॥9.00 గం॥ల వరకు
గురువారము : "ప్రకటన గ్రంథ వ్యాఖ్యానము"
సా॥5 గం॥ల నుండి రా॥8.15 ని॥ల వరకు
శుక్రవారము : "ఉపవాస ప్రార్థన"
ఉ॥ 10 గం॥ల నుండి 1 గం॥ వరకు మరియు
సా॥5 గం॥ల నుండి 8.30 ని॥ల వరకు
శనివారము : "వృద్ధుల సహవాసము"
సా॥3.00 గం॥ల నుండి 6.00 గం॥ల వరకు
"యౌవనస్థుల కూడిక"
సా॥6.00 గం॥ల నుండి రా॥8.30 ని॥ల వరకు

ప్రతి రోజు ఉదయకాల ప్రార్థన ఉ॥ 4 గం॥ల నుండి 7 గం॥ల వరకు యు.పి.ఎఫ్. రాంనగర్‌లో జరుగును.

ప్రతి రోజు ఉదయము 6గం॥ల నుండి రాత్రి 9గం॥ల వరకు మందిరము తెరచి ఉంచబడును. వ్యక్తిగతముగా ఆలయములో ప్రార్థనలు చేసుకొనవచ్చును. అవసరతల చొప్పున గృహ సందర్శనములు, రోగుల కొరకు ప్రార్థనలు జరుపబడును. 'దెబోరాస్వరం' పత్రిక చదివి దైవదీవెనలు పొందండి. జాయ్ చెరియన్ గారు ప్రసంగించిన 'దేవుని వెయ్యి నామముల ప్రసంగముల పుస్తకములు'(1 నుండి 7),పాటల సి.డి.లు, ప్రసంగముల ఆడియో సి.డి.లు, వి.సి.డి.లు మరియు 'విశ్వాసి యాత్ర కీర్తనలు' (1000 పాటలు) పుస్తకము యు.పి.ఎఫ్. ఆఫీసులో మీకు లభ్యమగును.

యు.పి.ఎఫ్. ప్రార్థన గోపురములో
ప్రతి రోజు ఉ॥ 5.00 గం॥ల నుండి రాత్రి 9.00 గం॥ల వరకు ప్రార్థన జరుగును. మీ ప్రత్యేక ప్రార్థన అవసరతలను మాకు తెలపండి.

యు.పి.ఎఫ్. పరిచర్య కొరకు ప్రార్థించగలరు.
www.joycherian.com
www.unitedpeoplesfellowship.org



ప్రొఫెసర్ పి.శామ్ కుమార్
డైరెక్టర్ : ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.

## శామ్ సూక్తులు

- భారమంతా దేవుని మీద వేసాను అని సోమరితనాన్ని బ్రతుకులోకి తెచ్చుకోకు.
- ఆయాసమైన ఆశయం మంచిదైయుండాలి - ఆయాసాన్ని చూడకు ఆశయం వైపు చూడు.
- ప్రతీది విధిరాత అని ఊరుకోకు - ప్రతీదానిని ప్రయత్నంతో సాధించు.
- మానవత్వం నీలో కనబడితే - నీలో ఉన్న దైవత్వాన్ని గమనించగలరు.
- అన్నీ నీవని తలంచకు, అందరూ నీవారని భ్రమపడకు ఏదీ నీది కాదు, ఎవరూ నీవారు కారు. మోసపోకు ప్రియనేస్తమా!
- పాపమునకు భయపడువాడు తెలియకుండానే దేవునికి భయపడువాడు.
- పడవకు చిల్లు పడకముందే గట్టు చేరాలి. శరీరము కృషించకముందే దేవుని చేరాలి.
- ప్రతీ ప్రశ్నకు సమాధానం, ప్రతీ సమస్యకు పరిష్కారం చూపించే మార్గమే "బైబిల్".
- అపరాధం చేసి ఆరాధన చేస్తే - ఆశించేది అందకుండా పోతుంది.
- లోకంలో బ్రతకడం నేర్చుకో, కాని - లోకాన్ని నీలోకి తెచ్చుకోకు. లోకమును బహుగా ప్రేమించు, దేవుని కళ్లతో చూసి ప్రేమించు.
- గొప్పవాడివని నీకు నీవు డబ్బా కొట్టుకోకు, డబ్బులిచ్చి గొప్పతనాన్ని కొనుక్కోకు.
- నీలో ఉండే దోషాలు చూసుకో - అవి లేకుండా, రాకుండా చూసుకో.
- చిన్న చిన్న విషయాలు పెద్ద పెద్దవిగా చేయవద్దు. చిలికి, చిలికి సునామీలుగా మారిపోతాయి.

## మీకు తెలుసా!

- క్రీపూ. 500 - క్రీ.శ.15వ శతాబ్దం వరకు అంధయుగంగా పరిగణిస్తారు.
- భూమిపై జీవం పుట్టుక క్రీపూ. 3500 మిలియన్ సంవత్సరాల క్రిందట జరిగింది.
- భూమిపై ఆవిర్భవించిన మొదటి ప్రాణి సయనోబ్యాక్టీరియా.
- భూమి గుడ్రంగా ఉందని ప్రకటించిన మొదటి శాస్త్రవేత్త అరిస్టాటిల్.
- ప్రపంచ దేశాల్లోకెల్లా ఒక చదరపు మైళ్ల వైశాల్యంలో ఎక్కువ చర్చ్‌లు ఉన్న దేశం జమైకా
- మానవ దేహంలోని అస్థిపంజరంలోని ఎముకల సంఖ్య 206
- వాటికన్ సిటిలో పనిచేసే ఉద్యోగులకు ఇన్‌కంటాక్స్ ఉండదు.
- మనిషి శరీరంలో పెరగని అవయవం కన్ను ఒక్కటే.
- మనిషి మెదడు సామర్థ్యం 10 టెరాబైట్‌ల పైనే ఉంటుంది.



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.